E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA    సంపుటి : 01    సంచిక : 135 గురువారం, ఏప్రిల్ 23, 2026    ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్    పేజీలు: 08    వెల :05/-

### కాళేశ్వరం విచారణలో రేవంత్‌రెడ్డి

# ప్రభుత్వం విఫలం



**హైదరాబాద్, ఏప్రిల్ 22 :** కాళేశ్వరం అవినీతి విచా రణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించా రు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివే దికకు సంబంధించి (బుధవారం) తెలంగా ణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యా న్ని మరోసారి బట్టబయలు చేసిందని పేర్కొన్నా రు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడు దల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవి నీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతంగా కోర్టు ముందు ప్రవేశపెట్టడం లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దని ధ్వజమెత్తారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఆధారాలను సమర్పించలేకపోవడం వల్ల, కమి షన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విష యంలో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యా నికి, అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపితమైందని ఎద్దేవా చేశారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు. రాష్ట్ర హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని కిషన్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే.. కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి పెద్ద పెద్ద హామీలు ఇచ్చారని ప్రస్తావించారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్నా.. ఏ ఒక్క అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని సీఎం అన్నారని చెప్పారు.. అలాగే, ఫార్ములా వన్ రేస్ పేరు మీద చేసిన ఖర్చులు, డ్రగ్స్ కేసు, భూ ఆక్రమణలు, భూ కేటాయింపులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని.. అవినీతి సొమ్మును కక్కిస్తానని పదే పదే రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ వాటిపై ఒక్కటంటే ఒక్క చర్య కూడా ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై.. రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోకపోవడానికి కారణం.. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న దోస్తీయేనని విమర్శించారు.

# విద్యా రంగంలో సంస్కరణల జోరు

## సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సమూల మార్పులు

**హైదరాబాద్, ఏప్రిల్ 22 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేస్తూ, అద్భుతమైన ఫలితాలను సాధిస్తోంది. అక్షరాస్యత పెంపు నుంచి బోధనా నాణ్యత వరకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలంగాణ విద్యా వ్యవస్థలో కొత్త విప్లవానికి నాంది పలికాయి. వందశాతం అక్షరాస్యత లక్ష్యంగా 'వయోజన విద్య'గతంలో నిర్లక్ష్యానికి గురైన వయోజన విద్యకు రేవంత్‌రెడ్డి సర్కార్ కొత్త ఊపిరి పోసింది. రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని వందకు వందశాతం పెంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ ముందుకు సాగుతోంది. తాజాగా నిర్వహించిన అక్షరాస్యత పరీక్షలకు ఏకంగా 6.31 లక్షల మంది వయోజనులు హాజరుకావడం ఒక రికార్డు. పెద్దల చదువుకు పెద్దపీట వేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. బోధనా నాణ్యతలో విప్లవాత్మక మార్పులువిద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, అవి వారికి ఎంతవరకు అర్థమవుతున్నాయనే అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పెద్దపల్లి జిల్లాలోని 61 పాఠశాలల్లో 'అకడమిక్ ఇన్‌స్పెక్షన్ టీమ్స్' ద్వారా ప్రత్యేక బోధనా పద్ధతులను అమలు చేశారు. కేవలం ఆరునెలల్లోనే బోధన నాణ్యతలో గణనీయమైన మార్పులు వచ్చాయి. బోధన వ్యూహాలు 48శాతం నుంచి 68శాతానికి




మెరుగయ్యాయి. తరగతి గదుల నిర్వహణ, విద్యా వనరుల వినియోగంలో ఉపాధ్యాయులు స్పష్టమైన పురోగతి సాధించారు. ప్రాథమిక విద్యపై ప్రత్యేక ఫోకస్పునాది విద్య గట్టిగా ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందని భావించిన ప్రభుత్వం, ప్రాథమిక స్థాయిలో అభ్యాస నైపుణ్యాలను పెంచింది. తెలుగులో 35శాతం, ఇంగ్లీష్‌లో 29శాతం, ఉర్దూలో 40శాతం అభ్యాస వృద్ధి నమో దైంది. విద్యార్థుల గణిత నైపు ణ్యాల్లో 30శాతం వరకు పెరుగుదల కనిపిం చింది. నిధుల వినియోగంలో దేశంలోనే నెంబర్ వన్‌కేంద్రం ప్రభుత్వం అందించే సమగ్ర శిక్ష నిధులను వినియోగి ంచుకోవడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 84శాతం నిధులను విద్యారంగం కోసం ఖర్చు చేసింది. విద్య కోసం కేటాయించిన ప్రతి రూపాయిని సద్వినియోగం చేస్తూ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెరుగైన వసతులు కల్పిస్తోంది. రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మిస్తుందనే నినాదంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకెళ్తోంది. అక్షరాస్యతలో అగ్రస్థానం, నాణ్యమైన బోధన, నిధుల పారదర్శక వినియోగంతో తెలంగాణ విద్యా రంగం నేడు దేశానికే ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తోంది.

### యూఎస్‌తో మలివిడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు



**అమెరికా-ఇరాన్ :** ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురు చూసిన అమెరికా-ఇరాన్ శాంతి చర్చలపై ఉత్కంఠకు తెరపడలేదు. అటు అమెరికా, ఇటు ఇరాన్ ప్రతినిధుల బృందం పాకిస్థాన్?కు రాలేదు. తమ పర్యటనను వాయిదా వేస్తున్నట్లు జేడీ వాన్స్? బృందం ప్రకటించింది. దీంతో చర్చలు లేనట్లే అని తెలుస్తోంది. మరోవైపు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు పొడగించారు. పాక్ అభ్యర్థన మేరకేఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# కేసీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, ఏప్రిల్ 22 :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి మరియు అక్రమాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంకా మాజీ మంత్రి హరీష్‌రావుకు తెలంగాణ హైకోర్టులో కీలక ఊరట లభించింది. జస్టిస్ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికపై స్టే విధిస్తూ హైకోర్టు బుధవారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు కీలక ఆదేశాలునివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోకుండా హైకోర్టు అడ్డుకట్ట వేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టును ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ఈ నివేదికలోని అంశాలను పరిగణనలోకి తీసుకుని కేసీఆర్ లేదా హరీష్‌రావులపై ఎటువంటి చట్టపరమైన లేదా విచారణాత్మక చర్యలు చేపట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌పై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. నేపథ్యం ఏంటి?కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, బడ్జెట్ పెంపు ఇంకా అవినీతి ఆరోపణలపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. రాజకీయ ప్రాధాన్య తరాష్ట్రంలో కాళేశ్వరంపై రాజకీయం



ముదురుతున్న వేళ, హైకోర్టు ఇచ్చిన ఈ స్టే ఆర్డర్ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వం ఈ నివేదికను అస్త్రంగా చేసుకుని తమను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని ఆరోపిస్తున్న విపక్షానికి, ఈ తీర్పు ఒక ప్రధాన ఆయుధంగా మారింది.

### పెండింగ్ అప్రోచ్ రోడ్ల పనులకు

# సబ్ కమిటీ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, ఏప్రిల్ 22 :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క అధ్యక్షతన ఇన్‌ఫ్రా అండ్ క్యాపిటల్ వర్క్స్ కేబినెట్ సబ్ కమిటీ (బుధవారం) సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావే శంలో సబ్ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకు ంది. తెలంగాణలో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ. 148 కోట్లకు ఆమోదం తెలిపింది. బ్రిడ్జిలు ఉన్నా అప్రోచ్ రోడ్లు లేక నిరుపయోగంగా మారాయని కేబినెట్ దృష్టికి వచ్చింది. పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ సీఎం ఆదే శాలు జారీ చేశారు. 1:4 నిష్పత్తిలో ప్రతిపా దనలు పంపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సరైన ప్రతిపాదనలు ఉంటే త్వరిత గతిన ఆమోదించాలని మల్లు భట్టి విక్రమార్క



ఆదేశించారు. జూన్ 8వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మార్గనిర్దేశం చేశారు. ప్రతి వారం పనుల పురోగతిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. టెండర్లు, పనుల నాణ్యతపై కఠిన పర్యవేక్షణ ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

# నాదెండ్ల భాస్కరరావు మృతిపై

## చంద్రబాబు, పవన్, లోకేశ్ సంతాపం



**అమరావతి, ఏప్రిల్ 22:** మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుమృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. నాదెండ్ల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భవవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. భాస్కరరావు తనయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు సీఎం. భాస్కరరావు కుటుంబసభ్యులకు సీఎం, మంత్రి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నాదెండ్ల భాస్కర రావు మృతిపై సంతాపం తెలిపారు. భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలి: డిప్యూటీ సీఎం'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు తుది శ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నా. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ ఆవేదన చెందారు. నాదెండ్ల భాస్కరరావు 70వ దశకం నుంచి ప్రజా జీవితంలో ఉన్నారన్నారు. న్యాయవాదిగా, రాజకీయవేత్తగా ఆయనకున్న పరిజ్ఞానం ఎంతో విలువైనదని చెప్పుకొచ్చారు. విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచి సేవలంది ంచారని గుర్తుచేశారు. పదవీ విచ్యుతి: ఎన్టీఆర్ అమెరికాలో గుండె శస్త్రచికిత్స చేయించుకుని తిరిగి వచ్చిన సమయంలో, నాదెండ్ల తన మద్దతుదారులతో కలిసి కాంగ్రెస్ అండతో గవర్నర్ రాంలాల్ ద్వారా ఎన్టీఆర్‌ను పదవి నుండి తొలగించేలా చేశారు. ముఖ్యమంత్రిగా: 1984 ఆగస్టు 16న నాదెండ్ల భాస్కరరావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.' నాదెండ్ల భాస్కర రావు కుమారుడు, నా సహచ ర మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారా ల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్.. పితృ వియోగం బాధ నుంచి త్వరగా కోలుకోవాలి' అని కాంక్షించారు. మనోహర్‌కు, ఇతర కుటుంబ సభ్యులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ

# క్లీన్ చిట్ ఇవ్వలేదు



**హైదరాబాద్, ఏప్రిల్ 22 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమి షన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమి షన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ (బుధవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పా టుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6 కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయి ంచారని. కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు ను హైకోర్టు తప్పు బట్టలేదని స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని పూర్తి గా సమర్థించిందని తెలిపారు. కమిషన్ ఫైండిం గ్స్‌ను కూడా హైకోర్టు తప్పుబట్టలేదని చెప్పుకొ చ్చారు. కమిషన్ ఆఫ్ ఇంక్వైరీ చట్టం 1952 లోని సెక్షన్ 3 ప్రకారం 6 ద్వారా ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ రాజ్యాంగబద్ధమేనని న్యాయస్థానం స్పష్టం చేసిందనివ్యాఖ్యానించారు. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు..కమిషన్ ఏర్పాటు అధికార పరిధిని మించింది కాదని.. అసమంజసం కాదని, అక్రమం కాదని, అని కూడా న్యాయస్థానం స్పష్టం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యు లపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపిందని చెప్పారు. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసు ఇవ్వలేదనే టెక్నికల్ అంశాన్ని తప్పుబట్టిందన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవద్దని పిటిషనర్లకు రిలీఫ్ ఇచ్చినట్లు తెలిపిందని చెప్పారు. ఇప్పటికే తమ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ చేపట్టాలని నిర్ణయించిందని అన్నారు. ఇప్పటికే సీబీఐకు లేఖ రాశామని ప్రస్తావించారు. ఈ రోజు వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచార ణకు అడ్డంకి కాదని.. హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తర్వాత తదుపరి చర్యల పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని మూమ్మాటికీ నిజమన్నారు.

### ఎవరు ఔనన్నా కాదన్నా.. కాళేశ్వరం

# తెలంగాణకు ప్రాణేశ్వరం

**హైదరాబాద్, ఏప్రిల్ 22:** ఎవరెన్ని కుట్రలు చేసినా న్యాయస్థానాల్లో అంతిమంగా ధర్మం జయిస్తుందని, సత్యం నినదిస్తుందని ఈరోజు మరోసారి నిరూపితమైందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పీసీ ఘోష్ నివేదికపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. ఘోష్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుట్రలు బట్టబయల య్యాయని, రేవంత్ నిజస్వరూపం హైకోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యిందంటూ హరీశ్ పోస్ట్ చేశారు. హరీశ్ రావు ట్వీట్...'సత్యమేవ జయ తే.. ఎవరెన్ని కుట్రలు చేసినా న్యాయస్థానాల్లో అంతిమంగా ధర్మం జయిస్తుందని, సత్యం నినదిస్తుందని మరోసారి నిరూపితమైంది. ప్రాథ మిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ నడిపిన విచారణను ఉన్నత న్యాయ



స్థానం తప్పుబట్టింది. వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కమిషన్ చేసిన వ్యాఖ్యలు చెల్లవని, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకో రాదని స్పష్టంగా తీర్పునిచ్చింది. దీంతో కాంగ్రె స్ ప్రభుత్వ రాజకీయ కుట్రలు బట్టబయల య్యాయి. ప్రజా సమస్యలు పక్కనపెట్టి డ్రామాలు ఆడిన రేవంత్ రెడ్డి నిజస్వరూపం హైకోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యింది. ఇప్పటికైనా కక్షసాధింపులు, రాజకీయ దుష్ప్రచారం మానేసి వెంటనే రెండు పిల్లర్ల మరమ్మతులు పూర్తి చేసి తెలంగాణ రైతుల ప్రయోజనాలు కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## ఉపాధ్యాయుడు వెంకటచారి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మంచాల ఎల్లయ్య



**తెలుగు గళం న్యూస్ పాలకుర్తి, ఏప్రిల్ 22**
జనగామ పాలకుర్తి మండలంలోని విస్నూర్ గ్రామ జడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయుడు చిలుకమారి వెంకటచారి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటచారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత గొప్పదని, ప్రతి ఉపాధ్యాయుడి జీవితంలో పదవీ విరమణ సహజమైన దశ అని అన్నారు.వెంకటచారి అనేక సంవత్సరాల పాటు విద్యార్థులకు బోధించి, వారిని ఉన్నత స్థానాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.కార్యక్రమంలో జఫర్ గడ్ గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- మార్కుఫెడ్ ద్వారా మక్కల కొనుగోలుకు జీవో జారీ చేయని ప్రభుత్వం**

**- కెసిఆర్ ప్రభుత్వంలో నర్సంపేటలో 42 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినది**

**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 22**
మొక్కజొన్న రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రేపు నర్సంపేట నల్లబెల్లి నెక్కొండ మండలాల్లో మక్కజొన్నా కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కెసిఆర్ ప్రభుత్వంలో నర్సంపేటలో 42 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రస్తుతం నర్సంపేటలో కేవలం 6 కొనుగోల కేంద్రలను మాత్రమే ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెంచకుండా రైతులను ఇబ్బంది పెడుతుంది. నర్సంపేటలో మార్కెట్ యార్డు లో మక్కాజొన్నాలు 20 రోజులుగా నిలిచిపోయిన కొనుగోళ్ళుఒక్క మక్కాజొన్నా రైతుకు కూడా ఇప్పటివరకు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదు 45 రోజుల నుండి 90 రోజుల వరకు అంటూ వాయిదాలు పెడుతుంది.



రైతులకు గత్యంతరం లేక ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్న రైతులు. గన్ని సంచుల కొరతతో 45 డిగ్రీల ఎండలో రోడ్లపైనా అవస్థలు పడుతున్న రైతులు నర్సంపేట నియోజకవర్గ పరిధిలో 70 వేల ఎకరాలకు పైగా రైతులు ఈ యాసంగిలో మక్కాజొన్నా సాగు చేయడం జరిగింది. ప్రభుత్వం మక్కల కేంద్రాలను సరిపడ ఏర్పాటు చేయడంలో మరియు మక్కలను కొనడంలో పూర్తిగా విఫలమైంది. మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం నామమాత్రంగా ప్రారంభించిది.రూ. 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్నను ప్రయివేట్ వ్యక్తులకు రూ. 1600 నుండి 1800 లకు రైతులు అమ్ముకుంటున్నరు. గతంలో కెసిఆర్ గారు ముందు చూపుతో రైతులకోసం ఏ ఇబ్బంది లేకుండా నీళ్లు, రైతుబంధు, కొనుగోళ్ళ సెంటర్లు ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం రైతుల పాలిట శాపం లా తయారైంది. ఇప్పటికైనా ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మొద్దు నిద్రలేచి అన్ని గ్రామాల్లో మక్కల కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలి. నియోజకవర్గ వ్యాప్తంగా 6 కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించి చేతులు దులుపుకోవాలని చూస్తుంది ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మొక్కజొన్నను ప్రభుత్వం మద్దతు ధరకు కొని రైతులను ఆదుకోవాలి లేని పక్షంలో రైతులకు మద్దతుగా రేపటి నుండి నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడతాం దీనికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని హెచ్చరించారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడపడం వల్ల ప్రమాదాలు: తెలంగాణ జాగృతి**

**తెలుగు గళం న్యూస్ కరీంనగర్ ఏప్రిల్ 22**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి, ఉద్యోగులకు ప్రభుత్వ హోదా కల్పించడంతో పాటు దీర్ఘకా లంగా పెండింగ్‌లో ఉన్న బకాయి లను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.సమ్మె కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతు న్నారని, వారి ఇబ్బందులకు ప్రభుత్వం బాధ్యత వహించాలని హరిప్రసాద్ అన్నారు.ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వం అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడిపించడం వల్ల కరీంనగర్‌లో ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని హెచ్చరించారు. అనుభవం గల డ్రైవర్లతోనే బస్సులు నడపాలని, వెంటనే కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ జాగృతి తరపున ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.




# సేవకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్న లెజెండ్:దొడ్డా

**- బలా భేష్ అంటున్న గ్రామ ప్రజలు"**

**- ఉపాధి కూలీలకు నీడ,నీరు, ఓఆర్ఎస్ అందించిన సర్పంచ్ అమ్ములుబాబు"**

**- కృతజ్ఞతలు తెలిపిన కూలీలు"**















**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్22(తెలుగుగళం)న్యూస్:**
ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి మండలంలో గల బేతుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములుబాబు) ప్రజల మన్ననలు పొందుతున్నారు.తనను నమ్ముకున్న,గెలిపించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం లో దూసుకెళ్తున్నారు.మొన్న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వేసవి ను దృష్టిలో పెట్టుకొని చల్లని త్రాగు నీరు కేంద్రం(చలివేంద్రం) ఏర్పాటు చేశారు.గత 30 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకొని విద్యుత్ లైన్ల సమస్య పరిష్కారానికి చొరవ చూపి ఎస్సీ,ఎస్టీ,బీసీ వాడలలో పాత విద్యుత్ లైన్లలో కేబుల్,స్థంభాలు విద్యుత్ శాఖ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేయించారు. మూడేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న త్రాగు నీటి పైప్ లైన్ల లీకేజీలకు మరమత్తులు చేయించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో వచ్చిన గ్రామ ప్రజలు కూర్చోడానికి కుర్చీలు ఏర్పాటు చేశారు.కార్యాలయానికి నూతన రంగులు వేసి సుందరంగా తయారు చేశారు.ఎంతో గొప్పగా నిర్వహించే అంకమ్మతల్లి తిరునాళ్ళ సమయంలో ఇబ్బంది పడకుండా రావి చెట్టు దగ్గర శ్రీ కృష్ణుడు కోవెల ప్రాంతంలో ప్రజల అవసరార్థం కల్వర్టు నిర్మించారు.అక్కడితోనే ఆగకుండా బుధవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పని ప్రదేశం వద్దకు అమ్ములుబాబు స్వయంగా వెళ్లి పనులు చేస్తున్న తీరును పరిశీలించి ఎండను సైతం లెక్కచేయకుండా పని చేస్తున్నారని తక్షణమే నీడ కోసం పని అనంతరం సేద తీరడానికి టెంట్ ఏర్పాటు చేయించారు,చల్లని త్రాగునీరు క్యానులు తెప్పించి దాహార్తిని తీర్చే దానికి నీరు పంపిణీ చేశారు,కూలీలకు ఇమ్యూనిటీ పవర్ తగ్గకుండా ఉండాలని ఆకాంక్షిస్తూ ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు పంపిణీ చేశారు.గ్రామంలో దొంగతనాలు జరిగితే దొంగలను పట్టుకోవడానికి,అసాంఘిక శక్తులు చేసే అసాంఘిక కార్యక్రమాలను గుర్తించి గ్రామ ప్రజలను కాపాడేదానికి ప్రస్తుతం 08 నిఘా నేత్రాలను(సీసీ కెమెరాలు) ఏర్పాటు చేస్తున్నారు.సేవా కార్యక్రమాలు చేస్తూ నిస్వార్థ పరిపాలన చేస్తున్న సేవకుడా బలా భేష్ అని ప్రజలు అభినం దిస్తున్నారు.ఉపాధి హామీ కూలీలు కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమాలలో:ఆయనతో పాటు వైస్ సర్పంచ్ చిట్టిమాదు చెన్నకేశవులు, వార్డుసభ్యులు,అభిమానులు పాల్గొన్నారు.

# భూమిని కాపాడుకోవాలి

**- క్రషర్ల విధ్వంసంపై న్యాయపోరాటానికి పిలుపు**



**తెలుగు గళం న్యూస్ శాయంపేట ఏప్రిల్ 22** ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక శివారులో ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సహజ వనరుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రైతు పల్లెబోయిన సుధాకర్ పొలంలో మొక్కలు నాటుతూ భూమి దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్, వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేందర్ దామెర (దారా) మాట్లాడుతూ, భూతాపం పెరుగుతున్న ఈ సమయంలో ప్రకృతిని కాపాడుకోవడం అత్యవసరమని అన్నారు.స్థానికంగా స్టోన్ క్రషర్ల కారణంగా గుట్టలు కనుమరుగవుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు.పత్తిపాక పరిసరాల్లో ఇప్పటికే ఒక పెద్ద గుట్ట క్రషర్ల ధాటికి నాశనం కావడం బాధాకరమని, మరో గుట్టను కూడా ధ్వంసం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. లాభాపేక్షతో సహజ వనరులను దోచుకుంటూ పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు."గుట్టలు పర్యావరణానికి రక్షణ కవచాలు. వాటిని నాశనం చేయడం రాబోయే తరాలకు తీవ్ర అన్యాయం" అని పేర్కొన్నారు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్రషర్లపై విచారణ జరిపి, గుట్టల విధ్వంసాన్ని అడ్డుకోవాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా "చెట్లు నాటండి -- భూమిని రక్షించండి" అనే నినాదంతో మొక్కలు నాటి, పరిసరాలను కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లెబోయిన సుధాకర్, అన్నె బోయిన రాజారాం, మొగ్గం సుమన్, కొంగర విజయ్ ప్రకాశ్, పరమాండ్ల ప్రమోద్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై లయన్స్ క్లబ్ జఫర్‌గడ్ అవగాహన కార్యక్రమాలు




**తెలుగు గళం న్యూస్ జఫర్ఘడ్ ఏప్రిల్ 22**
జఫర్‌గడ్ మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రపంచ భూ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ జఫర్‌గడ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.ఇందుకు సంబంధించిన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఎలెక్టెడ్ ఫస్ట్ గవర్నర్ పుట్ట హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమని, చెట్లు నాటడం ద్వారా ప్రకృతిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలను కూడా పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ జఫర్‌గడ్ అధ్యక్షుడు మామిడాల పూర్ణచందర్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రోత్సాహార్థం తిమ్మాపురం గ్రామంలో నోట్‌బుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ నోట్‌బుక్స్‌ను కోడి మాల సురేష్ సహకారంతో అందజేశారు.అదేవిధంగా, జఫర్‌గడ్ అలియాబాద్ శివారులోని ఐకెపి సెంటర్ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో తారా, ఎం. రేణుక, రజిత, హిమ్మత్ నగర్ హై




స్కూల్ హెడ్‌మాస్టర్ లయన్ మంగు జయప్రకాష్, రమణ సార్, టీచర్ జ్యోతి, క్లబ్ సెక్రటరీ లయన్ అంచూర యుగేందర్, సభ్యులు లయన్ ఎర్ర నరేష్, లయన్ మాద శ్రీధర్, పి.ఆర్.ఓ బోనగిరి శ్రవణ్ కుమార్, తిమ్మాపురం సర్పంచ్ పులి సమ్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిలిపురం శివారులోని వ్యవసాయ బావిలో యువతి మృతదేహం లభ్యం

- ఈ నెల 29 న పెళ్లికి ఏర్పాట్లు చేసిన తల్లిదండ్రులు
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మరిపెడ పోలీసులు







**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.**
పెళ్లి కోసం ఇరు కుటుంబాలతో పోరాడి ఆత్మహత్యాయత్నం చేసి చివరకు పెద్దలను ఒప్పించారు.. ఇద్దరి కుటుంబాలు ఒప్పుకొని ఈనెల 29వ తారీఖున పెళ్లి ముహూర్తం ఖరారు చేశారు. ఇంతలోనే ఇంట్లో విషాదం.. మరో వారం రోజుల్లో పెళ్లి ఉందనగా తండా సమీపంలో ఓ వ్యవసాయ బావిలో అనుమానాస్పద స్థితిలో యువతి శవమైంది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఇటుకల గడ్డ తండాలో బుధవారం చోటుచేసుకుంది,బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మండలం ఇటుకల గడ్డ తండాకు చెందిన భూక్య వెంకన్న- వినోదల కుమార్తె భూక్య సంగీత (20), కొత్త తండాకు చెందిన అజ్మీరా గోవిందు కుమారుడు అజ్మీర అరవింద్ రెండేళ్లుగా ప్రేమించుకుంటు న్నారు.ఈ విషయమై తల్లిదండ్రులను ఒప్పించేందుకు గతంలో సంగీత పురుగుల మందు కూడా తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో చేసేది లేక పెద్దలు పెళ్లికి అంగీకరించి ఈ నెల 29వ తేదీన ముహూర్తం ఖరారు చేశారు. కాగా మంగళవారం సాయంత్రం ప్రియుడి ఇంట్లో ఓ శుభకార్యముండగా సంగీత కుటుంబాన్ని ఆహ్వానించారు. ఈ క్రమంలోనే వారు గోవింద్ ఇంటికి వెళ్ళగా.. ప్రియుడు అరవింద్ యువతి వద్దకు వచ్చి తీసుకుని వెళ్ళినట్లుగా తెలుస్తోంది. అనంతరం సంగీత బుధవారం ఉదయం ఇటుకల గడ్డ తండా సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో పడి చనిపోయినట్లుగా స్థానికులు తెలిపారు. అయితే బావి సమీపంలో రక్తం మరకలతో కూడిన చెప్పులు ఉండడంతో యువతి మృతి పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న మరిపెడ ఎస్సై కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం
- ప్రభుత్వానికి నష్టం వచ్చినా రైతు నష్టపోవద్దన్నదే ప్రభుత్వ ఉదేశ్యం
- రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ నిబంధనలు పాటించి రైతులు సహకరించాలి
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలి
- మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి







**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం లోని రాంపురం గ్రామం ఆశాజ్యోతి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. 3లక్షల వరకు రుణ మాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయం, సన్నాలకు బోనస్, మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వ్యవసాయ యాంత్రికరణకు 50సబ్సిడీ వంటి పథకాలను అమలు చేస్తూ రైతుకు అండగా నిలుస్తుందని తెలిపారు. రైతులు ఆర్థికంగా నష్టపోకూడదనే ఉదేశ్యంతో ప్రభుత్వమే మద్దతు ఇచ్చి దాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలు తో సీజన్ కు ప్రభుత్వానికి 5వేల కోట్ల నష్టం వస్తుందని అయినప్పటికీ రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.రైతులు పంట అమ్మిన 3,4రోజులలోనే డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతాయాని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులకు తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకు దాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించడం ద్వారా రెండు రకాల లాభాలు ఉన్నాయని మహిళా బాధ్యతగా పని చేస్తారని అలాగే ఉపాధి తో పాటు ఆదాయం వచ్చి మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడుతాయాని వెల్లడించారు, ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం అలివేలు మంగ, సీసీ నర్సయ్య,ఆశజ్యోతిగ్రామీఖ్య సంఘం సెంటర్ నిర్వహకులు ఈరగని చెంద్రకళ,కుంచం నిర్మల,బందు కరుణ, వార్డు మెంబెర్ దిద్ది సందీప్,అలవాల బీమయ్య, బోర సతీష్, చింత వెంకన్న,గ్రామ రైతులు రాంపెల్లి రంజిత్,చింతపెల్లి గణేష్,దిద్ది గణేష్,చింతపెల్లి నాగరాజు,బోర లింగయ్య,దిద్ది ఉమేష్, అలవాల రాంమూర్తి, బోర ఉపేందర్, చింతపెల్లి మల్లేశం,ఈరగని దయాకర్,కుంచం లింగయ్య, బందు రామన్న,ఈరగని కర్ణాకర్, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్న ప్రభుత్వం

-- కార్మికుల హక్కులపై తీవ్ర దాడి
- పేరు మార్పులతో బాధ్యత తప్పించుకునే ప్రయత్నం
- ఐరిష్ విధానం రద్దు చేసి పాత మాస్టర్ పద్ధతి అమలు చేయాలి
- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి -- భూమిలేని పేదలకు రూ.12,000లు ఇవ్వాలి



**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 22**
ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి నాగయ్య ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా బలహీనపరుస్తూ, పేద కార్మికుల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు. "జి రామ్ జి" పేరుతో పథకాన్ని మార్చడం ద్వారా అసలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లక్ష్యాలను నీరుగార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పేరు మార్పు ద్వారా బాధ్యత తప్పించుకోవాలని ప్రభుత్వాలు చూస్తున్నాయని విమర్శించారు.పనిచేస్తున్న కార్మికులకు అమలు చేస్తున్న ఐరిష్ విధానం పూర్తిగా కార్మిక వ్యతిరేకమని, ఇది కూలీలకు న్యాయమైన వేతనాలు అందకుండా అడ్డుకుంటోందని పేర్కొన్నారు. వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి పాత మాస్టర్ పద్ధతిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.భూమిలేని పేదలకు రూ. 12,000లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమే కాకుండా పేదలతో చేసిన మోసమని అన్నారు.అలాగే జనవరి నుంచి ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను చెల్లించకపోవడం కూలీలను ఆర్థికంగా నలగదీసే చర్యగా అభివర్ణించారు."పేదల చెమటతో నడిచే ఈ పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం ఆపాలి.కార్మికుల హక్కులను హరించే ప్రతి నిర్ణయాన్ని సంఘం తీవ్రంగా ప్రతిఘటిస్తుంది. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను చేపడతాం" అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, పుత్కనూరి ఉపేందర్, గోషాంగి శంకరయ్య, సోమ సత్యం, బెజ్జరబోయిన మల్లేష్, కోరుకోప్పుల యాకయ్య, సాంబరాజు వెంకటస్వామి, గండి అంజయ్య, సిద్ధులు, గోకారపు లక్ష్మీ, ఐలాపురం నరసమ్మ, కుమ్మరి సుధా, పాలమాకుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ కొడవటూరు పాఠశాలలో విద్యార్థులకు ఉచిత స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ



**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 22**
జడ్పీహెచ్ఎస్ కొడవటూరు పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు నరసింహ స్వామి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా బచ్చన్నపేట ఎంఈఓ వెంకట రెడ్డి, కొడవటూరు సర్పంచ్ నీల కవిత మురళి, వాటర్ బాటిల్స్ దాత బత్తుల ఉపేందర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాతృత్వం ఎంతో గొప్పదని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వాటర్ బాటిల్స్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.పాఠశాల భౌతిక వసతుల అభివృద్ధిలో దాతల సహకారం కీలకమని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సేవ చేయడం ద్వారా వారి భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. దాత బత్తుల ఉపేందర్‌ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, కిషన్, మహమ్మద్ అంకుషావలి, రఘుమూర్తి, సిద్ధులు, శ్యామల, రాధిక, తార తదితరులు పాల్గొన్నారు.

# సంపంగి సూరయ్య దశదిన కర్మ: కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దబ్బట యాలాద్రి



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 22**
వరంగల్ జిల్లా: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంపంగి సూరయ్య దశదిన కర్మకు మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దబ్బట యాలాద్రి హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన సూరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి ఓదార్చారు.
ఈ కార్యక్రమంలో మహంకాళి విష్ణు, దబ్బెడు నరేష్, తాళ్ల సురేందర్, మేతారి రాజు, చింటూ, కర్ణాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు స్టే: కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 22**
వరంగల్ జిల్లా:పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన స్టే బీఆర్ఎస్ పార్టీ నిజాయితీకి నిదర్శనమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాజకీయ కక్షసాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రైతులను ఆగం చేసిందని ఒక ప్రకటనలో మండిపడ్డారు.రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదని, ముమ్మాటికీ పీసీసీ నివేదికని బీఆర్ఎస్ ముందు నుంచి చెబుతున్న మాట ఇవాళ అక్షరాలా నిజమైందని వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైందన్నారు. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలకు బ్రేక్ పడినట్లయిందని తెలిపారు.ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజిలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాలను పక్క రాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగిస్తే రేవంత్ సర్కారును రైతులు ఉరికించి కొట్టే రోజులు తప్పవని హెచ్చరించారు.ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి స్పష్టం చేశారు.

## కాళేశ్వరంపై అసత్య ప్రచారానికి హైకోర్టు బ్రేక్: కేసీఆర్ కడిగిన ఆణిముత్యమని నిరూపితమైంది

**- కాంగ్రెస్ కుట్రలకు హైకోర్టు చెక్: కాళేశ్వరం తెలంగాణ కల్పవల్లి ఆరూరి రమేష్**



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/ఏప్రిల్ 22**
వరంగల్ జిల్లా:ఎన్ని విచారణలు చేసినా, ఎన్ని కుట్రలు పన్నినా కేసీఆర్‌పై చేసిన ఆరోపణలు తప్పు అని హైకోర్టు తీర్పుతో నిరూపితమైందని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని, కడిగిన ఆణిముత్యం అని ఆయన అభివర్ణించారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పుతో బీఆర్ఎస్ వాదన నిజమైందని తెలిపారు."అది ఘోష్ కమిషన్ కాదు, కాంగ్రెస్ ఘోష" అని బీఆర్ఎస్ ముందే చెప్పిందని, కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలనే ఘోష్ రిపోర్టు రూపంలో ఇచ్చారని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం ఇష్టం లేని ఏపీ పెద్దల కుట్ర ఇందులో ఉందని, రాష్ట్రంలో సీఎం కుటుంబ సభ్యులు, మంత్రుల కమీషన్ల దందా నడుస్తోందని ఆరూరి రమేష్ విమర్శించారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదని, తెలంగాణలో సిరులు పండించే కల్పవల్లి అని పేర్కొన్నారు.కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి అంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని హైకోర్టు తీర్పుతో బీఆర్ఎస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

## జిల్లాలో క్రీడా సంబరం 10 కేంద్రాల్లో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు

**నేటితో ముగియనున్న కోచ్‌ల దరఖాస్తు గడువు.. రేపటి నుండే ప్రారంభం**

**పాల్గొనే బాలబాలికలకు అద్భుత అవకాశం:డీవైఎస్ఓ రఘు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి మరియు వేసవి సెలవులను క్రీడల్లో సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ సమాయత్తమైంది.వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (శాట్) ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అనుమతితో జిల్లావ్యాప్తంగా 10 ఎంపిక చేసిన కేంద్రాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సి.హెచ్. రఘు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ శిక్షణ శిబిరాలు ఏప్రిల్ 24 నుండి జూన్ 7, 2026 వరకు నిరంతరాయంగా కొనసాగుతాయి. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని 14 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలబాలికల కోసం ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిభావంతులైన చిన్నారి క్రీడాకారులను గుర్తించి, వారికి ప్రాథమిక స్థాయి నుండి సరైన మెళకువలను నేర్పించడం ద్వారా భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ఈ శిబిరాల ముఖ్య ఉద్దేశ్యం.శిక్షణ ఇవ్వడానికి ఆసక్తి ఉన్న కోచ్‌లు తమ దరఖాస్తులను సమర్పించాలని ఆయన కోరారు.ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చుఫిజికల్ డైరెక్టర్లు (ఎస్ ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్), వ్యాయామ విద్య ఉపాధ్యాయులు (పి ఈ టి),సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు ఈ శిక్షణ ఇవ్వడానికి అర్హులు.ఈ శిక్షణా కాలానికి గాను ఎంపికైన ప్రతి కోచ్‌కు ప్రభుత్వం తరపున రూ. 5,000/-గౌరవ వేతనంగా అందించబడుతుంది.ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఏప్రిల్ 23వ తేదీ (గురువారం) సాయంత్రం 4 గంటల లోపు జిల్లా కలెక్టరేట్ (ఐ డి ఓ సి) లోని రూమ్ నెంబర్ ఎఫ్-25/ఏ లో ఉన్న క్రీడల శాఖ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది.వేసవి శిక్షణ శిబిరాలలో పాల్గొనాలనుకునే విద్యార్థులు మరియు శిక్షణ ఇవ్వాలనుకునే కోచ్‌లు మరిన్ని వివరాల కోసం 9618011096 లేదా 8125113132 నంబర్లను సంప్రదించవచ్చు.జిల్లాలోని క్రీడా ప్రేమికులు మరియు విద్యార్థి లోకం ఈ అవకాశాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని డీవైఎస్ఓ రఘు కోరారు.

## కొత్తగూడెంలో రైతు సంఘం రాష్ట్ర మహాసభలు

**- జయప్రదం చేయాలని పిలుపు"**



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 22(తెలుగుగళం)న్యూస్ :** కొత్తగూడెం పట్టణంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు పిలుపునిచ్చారు.రైతుల సమస్యలు, వ్యవసాయ రంగ అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై చర్చించేందుకు ఈ మహాసభలు ముఖ్య వేదికగా నిలుస్తాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.పంటలకు సరైన ధరలు, సాగునీటి సదుపాయాలు, రుణమాఫీ వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. రైతుల హక్కుల సాధన దిశగా ఈ మహాసభలు కీలకమని వివరించారు.సభల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని, వసతి, భద్రత, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మోరంపూడి వెంకట్రావు, కోలికపోగు సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

## వనిత టీ స్టాల్ విజయ మిల్క్ డైరీ పార్లర్ డబ్బాలను తొలగించిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

**- జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నియంతృత్వ పద్ధతులను మార్చుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బాధిత మహిళలతో టిఆర్ఎస్ సిపిఎం ఎంఎస్పి ప్రజా సంఘాలు జాక్ ఆధ్వర్యంలో ధర్నా**











**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 22**
హైకోర్టు ఉత్తర్వులు ఆర్డర్లను ఉల్లంఘించి బుధవారం రోజు తెల్లవారు జాము రాత్రి ఒంటిగంట సమయంలో జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి అర్ధరాత్రి పూట ఎవరు లేని సమయంలో దొంగ చాటుగా భారీ స్థాయి క్రేన్లను ఉపయోగించి డబ్బులను తొలగించి పోలీస్ క్వార్టర్స్ గోడ ప్రక్కన పడవేశారు.ఈచర్యలను నిరసిస్తూ బాధిత కుటుంబాలతో జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలతో ధర్నా జరిగింది.ఈధర్నా కార్యక్రమంకు సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఎం ఎస్ పిజిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ ఎమ్మార్పీఎస్ గువ్వల రవి టిఆర్ఎస్ కౌన్సిలర్ పానుగంటి సువార్త హైకోర్టు న్యాయవాది ఎండి సాదిక్ అలీ జాక్ నాయకులు మంగళంపల్లి రాజు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళలని కోటీశ్వరులను చేయాలని లక్ష్యములో భాగంగా జనగామ జిల్లాలో వనిత టీ స్టాల్ విజయ మిల్క్ పార్లర్ డైరీ గత జిల్లా కలెక్టర్ ఇందిరా మహిళా శక్తి పథకంలో వారిని గుర్తించి వారికి స్వయం ఉపాధి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కాంపౌండ్ గోడ మూలకు ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే.జనగామ జిల్లాకు కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేద మహిళల పట్ల దళిత మహిళ పట్ల కక్షగట్టి డబ్బులు తొలగించాలని అని ప్రయత్నం చేయగా బాధిత మహిళలు దిక్కు తోచక గత్యంతము లేని స్థితిలో గౌరవ హైకోర్టును కోర్టును ఆశ్రయిస్తే వాదనలు విన్న కోర్టు మే ఒకటవ తేదీ వరకు బాధితులకు వ్యాపారం సజావుగా సాగే విధంగా ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని తెలిపింది.ఈ క్రమంలో బాధిత మహిళలకు స్థలాలు చూపించి వారిని ఒప్పించాల్సింది పోయి నిన్నటి రోజు నోటీసు డబ్బుకు అతుకు వేసి ఒక్కరోజు సమయం కూడా ఇవ్వకుండా రాత్రికి రాత్రి డబ్బులు తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. కోర్టు డబ్బులు తీసివేయాలని ఆర్డర్లో పొందుపరచలేదని గౌరవ హైకోర్టు ఆర్డర్ ను ధిక్కరించిన మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పై కోర్టుకు ధిక్కరణ పాల్పడ్డాడు అందుకోసం కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని వారందరూ డిమాండ్ చేశారు.జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీసుకు రావాలి అని చెప్పేసి అంటే రాజు భవన్ కు పోయినంత తనిఖీలు జరుగుతున్నాయని ఇది ప్రజాస్వామ్యమా రాచరికమైన దొరల గడియ అని ప్రశ్నించారు.గడిలపాలనబోయి ప్రజా పాలన వచ్చిందని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ జనగామ జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయం గడీల పాలనకు ఆనవాలుగా తయారైందని ఈనియంతృత్వ పద్ధతులను కలెక్టర్ మార్చుకోవాలని లేకుంటే జనగామలో తీవ్రస్థాయి ప్రతిఘటన పోరాట కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని వక్తలు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మల్లిగారి రాజు ఇరుగు సిద్ధులు మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత ఎమ్మార్పీఎస్ నాయకులు రాగల్ల ఉపేందర్ గువ్వల రవి అంబేద్కర్ సంఘం ఊడుగుల సాగర్ నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజయేందర్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్ తూటి దేవదానం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ మూడవ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గాయకురాలు మౌనిక కెవిపిఎస్ నాయకులు మబ్బు ఉప్పలయ్య తదితరులతోపాటు బాధిత మహిళలు పాలమాకుల చిన్న మంజుల పుత్కనూరి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల పక్షాన టీఆర్‌పీ పోరాటం

**- డిపో ముందు జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ బైఠాయింపు**





**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టిజిఎస్ ఆర్టిసి డిపో ముందు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె పోరాట ఉధృతిని సంతరించుకుంది.ఈ ఆందోళన కార్యక్రమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ హాజరై కార్మికులకు తన పూర్తి స్థాయి మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన కార్మికులతో కలిసి డిపో ఎదుట రోడ్డుపై బైఠాయించి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఆర్టీసీ ఉద్యోగులను తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 వేతన సవరణలో భాగంగా ఇవ్వాల్సిన 30 శాతం ఫిట్మెంట్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2025 వేతన సవరణ ప్రక్రియను కూడా జాప్యం లేకుండా ప్రారంభించాలని కోరారు.ఆర్టీసీ సంస్థ మనుగడ సాగించాలంటే ప్రభుత్వం ప్రతి నెలా 400 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని రవి పటేల్ సూచించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ట్రేడ్ యూనియన్ గుర్తింపు సంఘం ఎన్నికలను తక్షణమే నిర్వహించాలన్నారు. సంస్థలో పెరిగిన పనిభారాన్ని తగ్గించాలని, కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే అద్దె బస్సు డ్రైవర్లను కూడా ఆర్టీసీలో విలీనం చేసి, కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలబడుతుందని, సమ్మె నోటీసులో పేర్కొన్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని రవి పటేల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, అనంతల సంపత్, జిల్లా కోశాధికారి జిలకర శ్రీను,జిల్లా కమిటీ సభ్యుడు వైద్య లక్ష్మణ్, కార్మిక సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారాయణపురంలో రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి ముదిరాజ్ సేవా సమితి ఆర్థిక భరోసా



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నారాయణపురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మోటం సదయ్య ముదిరాజ్ నిరుపేద కుటుంబాన్ని పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ప్రతినిధులు బుధవారం పరామర్శించారు. పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పెసరు రాజన్న ఆదేశానుసారం, పల్లెబోయిన నాగరాజు ముదిరాజ్ అందించిన సమాచారం మేరకు జిల్లా బాధ్యులు రావుల కుమారస్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడింది.పుట్టెడు దుఃఖంలో ఉన్న మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ స్థానిక ముదిరాజ్ కుల పెద్దలు మోటం మొగిలి ముదిరాజ్ సమక్షంలో 7,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ బిడ్డలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెంది ఇతరులకు దానం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఆపదలో ఉన్న స్వకుల బాంధవులను ఆదుకోవడానికి సేవా సమితి ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నేత సుంకరి మనోహర్, లోకేష్, దండు చిరంజీవి ముదిరాజ్, స్థానిక కుల పెద్దలు మోటం మొగిలి, రిపోర్టర్ మోటం రాజు ముదిరాజ్,కీర్తిశేషులు మోటం సదయ్య కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు పాల్గొన్నారు. కష్టకాలంలో తమను పరామర్శించి ఆర్థికంగా ఆదుకున్నందుకు సదయ్య కుటుంబ సభ్యులు ముదిరాజ్ సేవా సమితికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వర్షాకాలం లోపే విద్యాసంస్థల మరమ్మతులు పూర్తి కావాలి--జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

- మొగుళ్లపల్లి ఎంజేపీ పాఠశాల ఆకస్మిక తనిఖీ
- ఏప్రిల్ 26 వరకు జిల్లాలో 'వెల్ఫేర్ వీక్' నిర్వహణ
-మే 10 నాటికి అంగన్‌వాడీల్లో వసతుల పునరుద్ధరణకు ఆదేశం







**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి మొగుళ్లపల్లి**

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న మరమ్మత్తు పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మొగుళ్లపల్లి మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే (ఎంజేపీ) పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల భవనాన్ని, మరుగుదొడ్లను పరిశీలించి, అవసరమైన మరమ్మత్తులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా 31 పాఠశాలల్లో మరుగుదొడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని విద్యాసంస్థల్లో 100 శాతం మంచినీరు, విద్యుత్ సరఫరా ఉండాలని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి పునరుద్ధరణ పనులను మే 10వ తేదీలోగా పూర్తి చేయాలని గడువు విధించారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన పనులకు వెంటనే అగ్రిమెంట్లు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు జిల్లాలో "వెల్ఫేర్ వీక్" (సంక్షేమ వారోత్సవాలు) నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు:ఏప్రిల్ 23: అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి విద్యార్థుల పురోగతిపై చర్చించాలి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించాలి.ఏప్రిల్ 24: నిరుద్యోగ యువత కోసం నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. భూపాలపల్లి, కాటారం ఏటిసి కేంద్రాల్లో వృత్తి నైపుణ్య తరగతులు ప్రారంభించాలి.ఏప్రిల్ 25: విద్యార్థులకు క్రీడలు, కళలు, డిజిటల్ లెర్నింగ్ మరియు వ్యక్తిత్వ వికాసంపై సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేయాలి.ఏప్రిల్ 26: 'బడిబాట/హాస్టల్ బాట' ద్వారా ఖాళీలను గుర్తించి, విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.ప్రజా పాలన లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వెల్ఫేర్ వీక్ కార్యక్రమాలపై ప్రతిరోజూ నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో సురేందర్, సర్పంచ్ విజయ, ప్రిన్సిపల్ శ్యామల వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# టెస్కోకే పెద్దపీట: ప్రభుత్వ వస్త్రాల సేకరణపై హైకోర్టు కీలక తీర్పు

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్22**



వరంగల్ జిల్లా: పర్వతగిరి ప్రభుత్వ సంస్థలకు కావలసిన చేనేత ఉత్పత్తులను టెండర్ విధానంలో కాకుండా టెస్కో ద్వారానే సేకరించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు పేర్కొన్నారు.గురుకుల పాఠశాలల విద్యార్థుల దుస్తుల సరఫరా కోసం జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్ వల్ల చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి వస్తుందని, దీన్ని రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నేతన్నలు ఆందోళనలు చేశారని ఆయన గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో వరంగల్ వీరాంజనేయ హ్యాండ్లూమ్ వీవర్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటీ ప్రభుత్వం 2024లో విడుదల చేసిన జీవోకు విరుద్ధంగా టెండర్లు పిలవడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిని విచారించిన హైకోర్టు ఈ టెండర్ చట్ట విరుద్ధమని తీర్పునిచ్చిందని, ప్రభుత్వ సంస్థలకు కావలసిన కార్పెట్లు, బెడ్‌షీట్లు, టవల్స్, దుస్తులు తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (టెస్కో) ద్వారానే కొనుగోలు చేయాలని ఆదేశించిందని తెలిపారు. హైకోర్టు తీర్పు నేతన్నలకు ఊరట కలిగిస్తుందని, ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా చేనేత వ్యతిరేక విధానాలను విడనాడి చేనేత పరిశ్రమ పరిరక్షణకు, కార్మికుల ప్రయోజనాలకు చేయూత అందించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.చేనేత సహకార సంఘాల రుణాలన్నింటినీ మాఫీ చేసి తిరిగి రుణ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు చేతినిండా పని కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు అమలు చేయాలని కోరారు. నేతన్నల సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టడంతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బొల్లేపల్లి చంద్రమౌళికి నివాళు లర్పించిన ప్రముఖులు

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**



బొల్లేపల్లి చంద్రమౌళి ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ పాల్గొని ప్రసంగించారు. చంద్రమౌళి గారు సమాజం పట్ల చూపిన చొరవ, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు.ఈ నివాళి కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై చంద్రమౌళి గారి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పాల్గొన్న వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకుడు తాళ్ళపల్లి సుధాకర్ గౌడ్, రేగొండ కరోబర్ రమేష్, గుంటోజు కిషన్, ఉజ్జిని రాజు తదితరులు ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు పాల్గొని చంద్రమౌళి గారికి అక్షర నివాళులు అర్పించారు.

# పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న కళ్యాణ లక్ష్మి--ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- రేగొండ రైతు వేదికలో ఘనంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం
- 118 మంది లబ్ధిదారులకు రూ.1.18 కోట్ల ఆర్థిక సాయం అందజేత







**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**

పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం తల్లిదండ్రులకు భారం కాకూడదన్న ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదలకు కొండంత అండగా నిలుస్తున్నాయని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రేగొండ కొత్తపల్లి గోరి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ఆడపిల్ల పెళ్లి అంటే ఒకప్పుడు అప్పుల పాలవ్వాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ నేడు ప్రభుత్వం అందిస్తున్న లక్షా నూట పదహారు రూపాయల ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఈ చెక్కులు అందుతున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.రెండు మండలాల్లోని మొత్తం 118 మంది లబ్ధిదారులకు కోటి 18 లక్షల రూపాయలకు పైగా విలువైన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.రేగొండ మండలంఈ మండలానికి చెందిన 81 మంది లబ్ధిదారులకు రూ. 81,34,425/- విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.కొత్తపల్లి గోరి మండలంకొత్తగా ఏర్పడిన కొత్తపల్లి గోరి మండలానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు రూ. 37,04,292/- విలువ గల చెక్కులను అందజేశారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. భారీ మొత్తంలో సహాయం అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, ఉమ్మడి మండలాల తహసిల్దార్లు, ఉమ్మడి మండలాల ఎంపీడీవోలు, వివిధ గ్రామాల సర్పంచులు,స్థానిక నాయకులు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యగారిపేట సెక్టార్ ఆద్వర్యంలో పోషణ పక్వాడ్ వేడుక"

- పాల్గొన్న సీడీపీఓ"



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్22(తెలుగుగళం)న్యూస్:**



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏప్రియల్ 09 నుండి 23 వరకు ప్రభుత్వం తలపెట్టిన పోషణ పక్వాడ్ వేడుకలలో భాగంగా సత్తుపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని అయ్యగారిపేట సెక్టార్ సూపర్ వైజర్ యు.మహాలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిడిపిఓ మేహరున్నీసాబేగం పాల్గొని ప్రసంగించారు.ఐదు ఏళ్లు నిండి ఆరో ఏడాదిలోకి అడుగుపెట్టిన అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు ఈ సందర్భంగా ఆమె చేతులమీదుగా గ్రాడ్యుయేషన్ ధృవీకరణ పత్రాలు ఇచ్చారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత,వ్యక్తిగత శుభ్రత,సమతుల ఆహారం తదితర అంశాలపై గర్భిణులకు అవగాహన కల్పించారు.అనంతరం చిన్నారులను తుకాలు వేసి బరువులను గుర్తించి పలు సూచనలు చేశారు.చిన్నారుల్లో వికలాంగత్వంలో అనగా మూగ, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారిని గుర్తించి ఆన్లైన్ లో పొందుపరచాలని తెలిపారు.అలా చేస్తే వారికి ఉపయోగపడే పరికరాలు ఇచ్చే అవకాశం ఉంది అన్నారు.అంగన్వాడీ కేంద్రాల నుండి బయటకు వెళ్లే ఆరేళ్ల చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులకు సూపర్ వైజర్ యు.మహాలక్ష్మి సూచించారు.

# జగ్గయ్యపేటలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

- రసాయనాలు వీడండి.. ఆరోగ్యాన్ని కాపాడండి--షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మాణికుమార్





**తెలుగు గళం న్యూస్ కొత్తపల్లిగోరి**

వ్యవసాయంలో మితిమీరిన రసాయనాల వినియోగం వల్ల నేల తల్లి సారం తగ్గిపోవడంతో పాటు మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని, దీనికి ప్రత్యామ్నాయంగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని అధికారులు పిలుపు నిచ్చారు. బుధవారం కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) సారయ్య, షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మాణికుమార్,గ్రామ సర్పంచ్ నడిపెల్లి సుశీల–వెంకట్రావు తదితరులు పాల్గొని రైతులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందడమే కాకుండా, పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు ప్రకృతి వ్యవసాయం ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు.ఇవి పంటలను పురుగుల నుండి రక్షించడమే కాకుండా, నేలలో సూక్ష్మజీవుల పెరుగుదలకు దోహదపడతాయని తెలిపారు.వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) దివ్య మాట్లాడుతూ.. కృషి సఖులు గ్రామ స్థాయిలో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రకృతి సాగుపై అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో రైతులకు ఎన్ ఏం ఎన్ ఎఫ్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కిట్లలో జ్యూట్ బ్యాగ్, టోపీ, నోట్‌ప్యాడ్, పెన్, క్యాలెండర్,కరపత్రం గుర్తింపు కార్డులు ఉన్నాయి. తాము నేర్చుకున్న మెళకువలను పొలాల్లో అమలు చేస్తామని, సేంద్రియ సాగుకు ప్రాధాన్యతనిస్తామని రైతులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు ముడుపు రజిత, బండ్ల రజిత,గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక



# కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికపై హైకోర్టు తీర్పు - కేసీఆర్, హరీశ్‌రావుకు ఊరట




**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖ లైన పిటిషన్‌లపై తెలంగాణ హైకోర్టు బుధ వారం తీర్పు వెలువరించింది. ఈ అంశంలో జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను సవాల చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన కేసీఆర్, హరీశ్‌రావుల కు న్యాయస్థానం ఊరట కల్పించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా పిటిష నర్లపై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించిం ది.విచారణ చేసి నివేదిక ఇచ్చిన కమిషన్ : కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని హైకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారే జీల నిర్మాణాల అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ పలువురిని విచారణ చేసిన తర్వాత నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన విషయం తెలిసిందే. ఘోష్ కమిషన్‌ను సవాల్ చేస్తూ పిటిషన్ : బ్యారే జీల్లో అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పీసీఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న జారీ చేసిన జీవో 6ను సవాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఐఏఎస్ అధికా రులు ఎస్.కె.జోషి, స్మితా సభర్వాల్‌లు వేర్వేరు గా దాఖలు చేసిన పిటిషన్‌లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాస నం సుదీర్ఘ విచారణ చేపట్టి మార్చి 12న తీర్పును రిజర్వు చేసింది.మా వాదనలను పరిగణలోకి తీసుకోలేదు : జస్టిస్ ఘోష్ కమిష న్‌పై తీర్పును ఈ నెల 8న వెలువరిస్తామని ప్రకటించినా కొంత ప్రక్రియ సిద్ధం కాకపోవడంతో కోర్టు ఏప్రిల్ 22కు వాయిదా వేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్ చేపట్టిన విచార ణ ప్రక్రియలో ఉల్లంఘనలు జరిగాయని, అభియోగాలు మోపే ముందు తమ వాదనను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన ర్లు న్యాయస్థానం ముందు పేర్కొన్నారు. విస్తృత ప్రజాప్రయోజనాల దృష్ట్యా కమిషన్ వేశామం టూ, మరొకరి పరువు ప్రతిష్ఠలు దెబ్బతీయడం సరైన పద్ధతి కాదని చెప్పారు. మరోవైపు ప్రభుత్వం తరఫు న్యాయవాదులు మీ రాష్ట్రంలో ఏమైనా కేసు పెట్టరా : రాష్ట్ర పోలీ సులు ఏమైనా కేసు నమోదు చేశారా అని సీబీఐ అడగడంతో ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని స్పష్టం చేస్తూ తాజాగా ఈ నెల 7న సీబీఐకి మరో లేఖను ప్రభుత్వం రాసింది. సుదీర్ఘమైన విచారణ, వాంగ్మూలాల సేకరణ అనంతరం గత ఏడాది ఆగస్టులో కమిషన్ తన రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించింది. ఈ తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరును ఈ తీర్పు ఎండగట్టిందని స్పష్టం చేశారు. ఇకనైనా రాజకీయ కుట్రలు పక్కనపెట్టి ప్రభుత్వం రైతుల కోసం పనిచేయాలన్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పీసీసీ నివేదిక అని నిజమైందని మండిపడ్డారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ భవన్ వద్ద బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.' 'హైకోర్టు తీర్పు ప్రకారం కాళేశ్వరం కమిషన్ రిపోర్టు చెత్త బుట్టలో వేయదగినది. కమిషన్ కేసీఆర్, హరీశ్ రావు ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలి అని సూచించినపుడు వారి తరఫున వాదనలు కూడా తప్పనిసరిగా వినాల్సి ఉంటుంది. దానిని ఘోష్ కమిషన్ ఏ మాత్రం పాటించలేదు. దీని కారణంగా ప్రభుత్వం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది" -కేసీఆర్ తరఫు న్యాయవాది"పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పు హర్షణీయం. కాంగ్రెస్ కక్షపూరిత విధానాలు మార్చుకోవాలి. కాళేశ్వ రంపై నిందలు వేసి కేసీఆర్ ప్రతిష్ట దెబ్బతీసే ందుకు కుట్ర చేశారు. కాళేశ్వరానికి రెండున్న రేళ్లు మరమ్మతులు చేయలేదు. గత్యంతరం లేక ఇప్పుడు కాళేశ్వరా నికి మరమ్మతులు చేస్తున్నా రు. కేసీఆర్‌పై చేసిన కాంగ్రెస్, బీజేపీ క్షమాపణ చెప్పాలి.

# ఎమ్మెల్సీల నియామకంపై విచారణ వాయిదా.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** తెలంగాణలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించిన వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జులై 22వ తేదీకి వాయిదా పడింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం కొత్తగా సిఫార్సు చేసిన అభ్యర్థులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్‌కు మరికొంత సమయం కావాలని అటార్నీ జనరల్ కోరడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేసిన ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ (అజారుద్దీన్) ల నియామకంపై కొత్త గవర్నర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అటార్నీ జనరల్ వెంకటరమణి ధర్మాసనానికి వివరించారు. ఈ నెల 31తో ఆరు నెలల గడువు ముగుస్తున్న తరుణంలో, గవర్నర్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఈ విచారణను కొనసాగించాలా లేదా ముగించాలా అన్నది తేలుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాసోజు శ్రావణ్, కుర్రా సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేయగా.. అప్పటి గవర్నర్ తమిళిసై ఆ ఫైల్‌ను తిరస్కరించారు. దీన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు కోర్టును ఆశ్రయించారు. అయితే, పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి, కొత్త వారిని నియమించుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని గతంలోనే జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం అభిప్రాయపడింది. ఆ మేరకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాత సిఫార్సులను పక్కన పెట్టి. కొత్త నోటిఫికేషన్ ద్వారా కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను ప్రతిపాదించింది. వీరి నియామకంపై గవర్నర్ నిర్ణయం వెలువడితే ఈ న్యాయపరమైన చిక్కులు తొలగిపోయే అవకాశం ఉంది.

# హైకోర్టు తీర్పు ఎవరికీ చెంపపెట్టు కాదు



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై టీజేఏసీ అధ్యక్షులు కోదండరాం స్పందించారు. హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని, లోపాలు ఉన్నాయని కాగ్, విజిలెన్స్, ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్‌లు ఇచ్చాయని తెలిపారు. ఈ నివేదికల ఆధారంగా కూడా చర్యలు తీసుకోవచ్చన్నారు. విచారణ చేయకపోతే సీబీఐదే తప్పవుతుందని టీజేఏసీ అధ్యక్షులు చెప్పుకొచ్చారు.కాళేశ్వరంలో తప్పు జరిగిందని తెలుస్తున్నప్పుడు చర్యలు తీసుకోడానికి ఇబ్బంది ఏంటని కోదండరాం ప్రశ్నించారు. 'బ్యారేజ్ నిర్మాణంలో పిల్లర్లు కుంగిపోయినవి మనకు కనిపిస్తుంది కదా... ఇంకేం కావాలి' అని అన్నారు. కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు ఎవరకీ చెంపపెట్టు కాదని కోదండరాం స్పష్టం చేశారు.

# అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**తెలుగు గళం న్యూస్ హన్మకొండ, ఏప్రిల్ 22**





హన్మకొండ జిల్లాలో మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. దరఖా స్తుల సంఖ్య, పరిశీలన విధానం వంటి అంశాలపై డీపీఆర్‌ఓను అడిగి తెలుసుకున్నారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలని తెలిపారు.ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీపీఆర్‌ఓ ఆయూబ్ అలీ, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అరుణ, డీఎంఎస్సీ సభ్యులు గడ్డం కేశవమూర్తి, బీఆర్ లెనిన్, వల్లాల జగన్, సంతోష్, నయిమ్, బుచ్చిరెడ్డి, మధు, సుధాకర్, గోకారపు శ్యామ్, బొల్లా ఆమర్ పాల్గొన్నారు.

# 'నేను ఆరోగ్యంగానే ఉన్నాను, ఎవరూ ఆందోళన చెందవద్దు



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** పటాన్‌చెరు ఎమ్మెల్యే , బీఆర్ఎస్ నేత గూడెం మహిపాల్ రెడ్డి.. తన ఆరోగ్యంపై ఒక ప్రకటన విడుదల చేశారు. తాను ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని తేల్చి చెప్పారు. తన ఆరోగ్యం పట్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపారు. మంగళవారం రోజున సాయంత్రం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాత్రూంలో నుంచి బయటికి వస్తున్న సమయంలో కాలుజారి పడటంతో గూడెం మహిపాల్ రెడ్డి గాయపడ్డారు. అయితే అది స్వల్ప గాయమేనని ఆయన తాజాగా వెల్లడించారు. వెంటనే ఆస్పత్రికి వెళ్లగా పరిశీలించిన డాక్టర్లు.. వారం రోజుల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులు తన ఆరోగ్యంపై ఆందోళన చెందవద్దని గూడెం మహిపాల్ రెడ్డి హితవు పలికారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతోపాటు.. భగవంతుడి కృప.. కార్యకర్తల అభిమానంతో తాను త్వరలోనే కోలుకుని ప్రజాసేవలోకి తిరిగి వస్తానని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఇంట్లో బాత్రూంలో జారి పడడంతో నిన్న గూడెం మహిపాల్ రెడ్డికి గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన సిబ్బంది, కుటుంబ సభ్యులు.. ఆయనను జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మహిపాల్ రెడ్డి త్వరగా కోలుకోవాలని అభిమానులు, పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.ఇక అంతకుముందు సోమవారం రోజున ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన గూడెం మహిపాల్ రెడ్డి వివిధ అంశాలపై కీలక సూచనలు చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు అత్యవసరమైన తాగునీరు, విద్యుత్ సరఫరాతోపాటు పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని హితవు పలికారు.లో వోల్టేజ్ సమస్య రాకుండా డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా కోసం కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే పటాన్‌చెరు నియోజకవర్గంలోని 5 మున్సిపాలిటీలకు మంజూరైన రూ.75 కోట్లను అతి త్వరలోనే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

# మరో సకల జనుల సమ్మెగా మారుస్తాం



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొంటు న్నారని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడు తూ. అమరవీరులకు నివాళులర్పించి సమ్మెను ముందుకు తీసుకెళ్తామని.. కార్యా చరణ ప్రకటిస్తామని చెప్పారు. ఇచ్చిన హామీలను ప్రభు త్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాలయాపన కోసమే ప్రభుత్వం కమిటీ వేసిందని విమర్శించారు. కమిటీ అవసరం లేదని.. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు జేఏసీ చైర్మన్ తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను సర్కార్ వెంటనే ప్రారంభించాలని వెంకన్న డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగుతుందని.. వెనక్కి తగ్గమని స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు సంపూర్ణంగా మద్దతిచ్చాయని... మరో సకల జనుల సమ్మెగా మారుస్తామని అన్నారు. సమ్మెకు మంద కృష్ణ మాదిగ, బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య మద్దతు ఇస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం తమను చర్చలకు ఆహ్వానించాలని.. మరో సకల జనుల సమ్మె కాకుండా చూసుకోవాలని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న హెచ్చరించారు.

# కోర్టు తీర్పుతో కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కలగాలి




**మహబూబ్‌నగర్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రట్ల మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్ట్ ఆదేశించడంతో న్యాయం గెలిచిందన్నారు.కోర్టు తీర్పుతో నైనా కాంగ్రెస్, బీజేపీలకు కనువిప్పు కలగాలని అన్నారు.తెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్,బీజేపీలు అడ్డగోలుగా విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందారని విమర్శించారు. కేసీఆర్( ఖజ= ) ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు. కానీ న్యాయ స్థానాలపై నమ్మకంతో కేసీఆర్ ,హరీష్ రావు పోరాడగా చివరకు నిజం గెలిచిందన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్యలు, వేధింపులు మానుకోవాలని హితవు పలికారు. పాలనపై దృష్టి సారించాలని సూచించారు.

# సమ్మె కొనసాగిస్తున్న ఆర్టీసీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై యాజమాన్యం దృష్టి




ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్య ంలో యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ప్రయాణికులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా 1000 బస్సులను అద్దె, ఔట్ సోర్సింగ్ విధానంలో నడపడానికి సిద్ధం చేసింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి కార్మి కులు సమ్మె చేస్తామని పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం 480 ఎలక్ట్రిక్ బస్సులను, 250 అద్దె బస్సులు, మరో 270 ఇతర బస్సులను పొరుగు సేవల పద్ధతిలో నడపనున్నట్టు ఆర్టీసీలోని ఓ కీలక ఉన్నతాధికారి తెలిపారు.కనీసం 2వేల బస్సులు అవసరం : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?లో నిత్యం 3000 బస్సుల్లో సుమారు 26 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 1000 బస్సులతో నెట్టుకురావడం గ్రేటర్ ఆర్టీసీకి ఇప్పుడు పెద్ద సవాల్‌గా మారి ంది. ప్రయాణికుల అవసరాల మేరకు కనీసం 2 వేల బస్సులైన ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నడపాలి. 1000 బస్సులతో ట్రిప్పుల సంఖ్య పెంచినా డిమాండ్‌కు తగినన్ని సర్వీసులు సర్దుబాటు చేయడంలో పలు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ప్రధానమంత్రి ఈ డ్రైవ్ పథకం కింద తీసుకొచ్చిన ఎలక్ట్రికల్ బస్సుల్లో డ్రైవర్లు అందరూ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తుండటంతో, కండక్టర్లనూ ఇదే విధానంలో నియమించాలని ఆర్టీసీ యాజమా న్యం భావిస్తోంది. గతంలో చేపట్టిన ఆర్టీసీ నియామకాల్లో అవకాశాలు రాని వారిని సమ్మె సమయంలో వినియోగించాలని ఆర్టీసీ పలు ఆలోచనలు చేస్తోంది.30 లక్షల మందికి పైగా ప్రజారవాణాపైనే : హైదరాబాద్? మహానగరం లో ఎంఎంటీఎస్ సర్వీసులతో నగరంలో నిత్యం 30 లక్షల మందికి పైగా ప్రజా రవాణా (ప్రభుత్వ)పై ఆధారపడి ఉండగా ఆర్టీసీలో 26 లక్షలు, ఎంఎంటీఎస్ 60 వేలు, మెట్రో 4.5 లక్షలు, లోకల్, ప్యాసింజర్ రైళ్లలో మిగిలిన వారు ప్రయాణాలు చేస్తున్నారు. క్యాబ్‌లు, షేర్ ఆటోల్లో ప్రయాణించేవారు మళ్లీ దీనికి అదనం. సమ్మె వల్ల బస్సులు పరిమితంగా నడుపుతుం డటంతో మిగిలిన విభాగాల్లో సర్వీసులను పెంచాల్సిన అవసరం అనివార్యంగా ఏర్పడింది. వగా ఉంటుంది. ఈ సమయంలో నగరంలో, శివారు ప్రాంతాల నుంచి ఎక్కువ బస్సులు నడపాల్సి ఉంటుంది. ఆఫీసులకు వెళ్లేవారు, విద్యార్థులు, రోజువారీ కార్మికులు, ప్రధానంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఉంది. ఎల్బీనగర్, ఉప్పల్, ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, ఐటీకారిడార్, పటాన్‌చెరు మార్గాల్లో ఉద్యోగాలు చేసే వారు ఎక్కువగా ఉంటారు. దీంతో ఆఫీసుకు వేళల్లో అధిక సంఖ్యలో బస్సులు అవసరం ఉంటుంది. కామారెడ్డి, మెదక్‌లలో ఉద్రిక్తతలు : కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉద్రిక్తత తలెత్తింది. పోలీసుల బందోబస్తు మధ్య అద్దె బస్సు నడిపేం దుకు డ్రైవర్ యత్నించగా ఆర్టీసీ కార్మికులు బస్సును అడ్డుకొని గాలి తీసేశారు. మెదక్ ఆర్టీసీ డిపో వద్ద కార్మికులు–పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. మెదక్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల నిరసనలను భగ్నం చేయడంతో కొద్ది సేపు వాతావరణం వేడెక్కింది. మెదక్ ఆర్టీసీ డిపో నుంచి మొదటి బస్సు పటాన్‌చెరుకు బయలుదేరింది. ఆర్టీసీ సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఉద్యోగుల మధ్య చర్చలు సఫలమైతేనే ఈ సమస్య కొలిక్కి వచ్చే అవకాశం ఉంటుంది.

# 9 సిక్స్‌లు, 7 ఫోర్లు.. తుఫాన్ సెంచరీతో కాటేరమ్మ కొడుకు బీభత్సం..



సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ సంచలనం అభిషేక్ శర్మ ఐపీఎల్ 2026లో మరోసారి తన బ్యాట్‌కు పనిచెప్పాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన కీలక పోరులో అద్భుత శతకంతో చెలరేగడమే కాకుండా వ్యక్తిగత రికార్డులను తిరగరాశాడు. ప్రపంచ కప్ వైఫల్యాలను మరచి, లీగ్ క్రికెట్‌లో తన సత్తా ఏంటో ఈ ఇన్నింగ్స్‌తో మరోసారి నిరూపించుకున్నాడు.

ప్రపంచ కప్ చేదు జ్ఞాపకాలను చెరిపేస్తూ..

ఇటీవల జరిగిన ప్రపంచ కప్ పోటీలలో అభిషేక్ శర్మ తీవ్ర ఒత్తిడికి లోనై వరుసగా మూడు సార్లు సున్నా పరుగులకే అవుట్ అయ్యాడు. ఆ సమయంలో విమర్శలు ఎదుర్కొన్న ఈ యువ ఆటగాడు, ఐపీఎల్ వేదికగా అద్భుత పునరాగమనం చేశాడు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ మైదానంలో ఢిల్లీ బౌలర్లను ముప్పుతిప్పలు పెడుతూ మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. ప్రారంభంలో కాస్త నెమ్మదిగా ఆడినా, ఒక్కసారి కుదురుకున్నాక తన అసలు సిసలు విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. 47 బంతుల్లోనే అజేయ శతకం..సాధారణంగా మెరుపు వేగంతో ఆడే అభిషేక్, ఈ మ్యాచ్‌లో 25 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత మరింత దూకుడు పెంచి కేవలం 47 బంతుల్లోనే తన కెరీర్‌లో రెండో ఐపీఎల్ శతకాన్ని నమోదు చేశాడు. ఢిల్లీ బౌలింగ్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ, పరుగుల వరద పారించాడు. ఈ శతకంతో ఐపీఎల్ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నాడు.

2000 పరుగుల మైలురాయి.. దిగ్గజాల సరసన అభిషేక్..ఈ మ్యాచ్‌లో 59 పరుగుల వద్దకు చేరుకోగానే అభిషేక్ శర్మ సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున 2000 పరుగుల మైలురాయిని అధిగమించాడు. ఈ ఘనత సాధించిన నాలుగో ఆటగాడిగా ఆయన రికార్డు సృష్టించాడు. గతంలో డేవిడ్ వార్నర్, శిఖర్ ధావన్, కేన్ విలియమ్సన్ వంటి మేటి ఆటగాళ్లు మాత్రమే ఈ మైలురాయిని అందుకున్నారు. విశేషమేమిటంటే, శిఖర్ ధావన్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ ఆటగాడు అభిషేక్ శర్మ కావడం గమనార్హం.

ఐపీఎల్‌లో ఎస్ఆర్‌హెచ్ తరపున అత్యధిక పరుగులు..డేవిడ్ వార్నర్ (4014 పరుగులు)

శిఖర్ ధావన్ (2768 పరుగులు)

కేన్ విలియమ్సన్ (2101 పరుగులు)

అభిషేక్ శర్మ (2000లి)

ఐపీఎల్‌లో ఎస్ఆర్‌హెచ్ తరపున అత్యధిక 50ం స్కోర్లు

42 -- డేవిడ్ వార్నర్

19 -- శిఖర్ ధావన్

18 -- కేన్ విలియమ్సన్

13లి -- అభిషేక్ శర్మలి

12 -- హెన్రిచ్ క్లాసెన్, మనీష్ పాండే

అలాగే, 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన సందర్భాల్లోనూ అభిషేక్ (13 సార్లు) నాలుగో స్థానానికి చేరుకున్నాడు. హెన్రిచ్ క్లాసెన్, మనీష్ పాండే వంటి అనుభవజ్ఞులను వెనక్కి నెట్టి ఈ యువ కిశోరం దూసుకుపోతోంది. ఈ ఇన్నింగ్స్ సన్‌రైజర్స్ అభిమానులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# ఒకే ఓవర్‌లో 3 వికెట్లు.. మైండ్ బ్లోయింగ్



ఉప్పల్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 242 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ఆరంభం నుంచే ఢిల్లీ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. కేవలం మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపిస్తూ 135 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ భారీ స్కోరుతో హైదరాబాద్ జట్టు విజయం దాదాపు ఖాయమైంది.మలింగ మ్యాజిక్ -- ఢిల్లీ తడబాటు..

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును శ్రీలంక వేగవంతమైన బౌలర్ ఇషాన్ మలింగ ఆదిలోనే దెబ్బకొట్టాడు. తన పదునైన బంతులతో కీలకమైన 4 వికెట్లు పడగొట్టి ఢిల్లీ బ్యాటింగ్ వెన్నెముకను విరిచాడు. 18 ఓవర్లు ముగిసేసరికి మ్యాచ్ హైదరాబాద్ వైపు మొగ్గు చూపినా, చివరి ఓవర్‌లో చోటుచేసుకున్న పరిణామాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి.

హర్ష్ దూబే ఆఖరి ఓవర్ సంచలనం..

ఢిల్లీ విజయానికి చివరి ఓవర్‌లో 51 పరుగులు అవసరమైన తరుణంలో కెప్టెన్ ఇషాన్ కిషన్ బంతిని యువ స్పిన్నర్ హర్ష్ దూబేకు అందించాడు. అంతకుముందు ఒక ఓవర్ వేసి అందించాడు. అంతకుముందు ఒక ఓవర్ వేసి 10 పరుగులు ఇచ్చిన హర్ష్, ఆఖరి ఓవర్‌లో అద్భుతం చేశాడు. కేవలం పరుగులు నియంత్రించడమే కాకుండా, ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసి ఢిల్లీని 195 పరుగుల వద్దే కట్టడి చేశాడు. దీంతో హైదరాబాద్ 47 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది.


ఎస్ఆర్‌హెచ్ చరిత్రలో సరికొత్త రికార్డు..

ఈ ప్రదర్శనతో హర్ష్ దూబే ఐపీఎల్ చరిత్రలో ఒక అరుదైన ఘనత సాధించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఇన్నింగ్స్ 20వ ఓవర్‌లో మూడు వికెట్లు పడగొట్టిన తొలి స్పిన్నర్‌గా ఆయన రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో ఈ ఘనత సాధించిన ఐదో స్పిన్నర్‌గా హర్ష్ నిలిచాడు. గతంలో అమిత్ మిశ్రా, ఆడమ్ జంపా, రాహుల్ తెవాటియా, కృనాల్ పాండ్యా మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు.

ఈ విజయంతో ఐపీఎల్ 2026 పట్టికలో హైదరాబాద్ తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసి ఈసారి టైటిల్ రేసులో తాము ఎంత బలంగా ఉన్నామో నిరూపించుకుంది.

# క్రికెట్‌లో బిష్ణోయ్ గ్యాంగ్ కలకలం.






: క్రికెట్ ప్రపంచంలో మరో కలకలం రేగింది. పవిత్రమైన క్రీడగా భావించే క్రికెట్‌లో మాఫియా అడుగుపెట్టిందన్న వార్త క్రీడాభిమానులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా సాగుతున్న ఈ కుంభకోణంలో కెనడా జాతీయ జట్టు కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఇక్కడ విస్తుపోయే విషయం ఏమిటంటే... ఈ ఫిక్సింగ్ వెనుక భారత మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది. ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ ఇప్పటికే రంగంలోకి దిగి విచారణను వేగవంతం చేసింది.ఫిక్సింగ్ వెనుక భయంకరమైన కథకెనడియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కథనం ప్రకారం.. జూలై 2025లో బ్రిటిష్ కొలంబియాలోని ఒక రెస్టారెంట్‌లో జరిగిన సంఘటన ఈ కుంభకోణానికి పునాది వేసింది. అక్కడ భోజనం చేస్తున్న కెనడా జాతీయ జట్టు స్టార్ ప్లేయర్ దగ్గరకు ఇద్దరు వ్యక్తులు వచ్చి, తాము బిష్ణోయ్ గ్యాంగ్ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారట. దిల్‌ప్రీత్ బజ్వాను జట్టులోకి తీసుకోవడమే కాకుండా, అతన్ని కెప్టెన్‌గా నియమించడానికి మద్దతు ఇవ్వాలని, లేదంటే అతని కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించినట్లు సమాచారం. గన్ పాయింట్ బ్లాకులో పెట్టి బెదిరించి జట్టు కెప్టెన్‌ను మార్చడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు.వివాదాస్పద ఓవర్.. ఐసీసీ రంగప్రవేశంన్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా బౌలింగ్ చేసిన ఒక ఓవర్ విపరీతమైన అనుమానాలకు తావిచ్చింది. ఆ ఓవర్‌లో అతను అనూహ్యంగా పరుగులు ఇచ్చుకోవడం, బౌలింగ్ శైలి అనుమానాస్పదంగా ఉండటంతో ఐసీసీ అధికారులు అప్రమత్తమయ్యారు. స్పాట్ ఫిక్సింగ్ జరిగిందన్న బలమైన అనుమానంతో బజ్వా మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి, అతనిపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలోనే గ్యాంగ్‌స్టర్లతో అతనికి ఉన్న లింకులు బయటపడుతున్నాయి. జైలులో ఉంటూనే నెట్‌వర్క్ నడిపే బిష్ణోయ్, ఇప్పుడు క్రికెట్ బెట్టింగ్ మాఫియాలోకి కూడా ప్రవేశించాడని రిపోర్టులు చెబుతున్నాయి.బోర్డు మెంబర్ల ప్రమేయం?కేవలం ఆటగాళ్లే కాకుండా, క్రికెట్ కెనడా ప్రెసిడెంట్ అరవిందర్ ఖోసా కూడా ఈ ముఠాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దిల్‌ప్రీత్ బజ్వాను కెప్టెన్ చేయడంలో ఖీయించి ఒత్తిడి ఎదుర్కొన్నట్లు పేర్కొనడం సరమ్యూనిటీని లక్ష్యంగా చేసుకుని ఈ ముఠా అక్కడ హత్యలు, వసూళ్లు, కాల్పులకు తెగబడుతోంది. ఇప్పుడు వీరి దృష్టి క్రికెట్‌పై పడటం ఆటగాళ్ల భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇస్తే తప్ప, ఇది ఎంత దూరం విస్తరించిందో తెలియదు. ప్రస్తుతానికైతే వరల్డ్ కప్ వేదికగా జరుగుతున్న ఈ పరిణామాలు క్రికెట్ పరువును గంగలో కలిపేలా ఉన్నాయి.

# మీ మనీ డబుల్ గ్యారంటీ.. పోస్టాఫీసుల్లో సూపర్ స్కీమ్.



కేంద్ర ప్రభుత్వం అనేక పొదుపు పథకాలను దేశ ప్రజల కోసం అందుబాటులోకి తెచ్చింది. వీటికి కేంద్రం హామీ ఇస్తుండటంతో మీ డబ్బులకు రక్షణ కూడా ఉంటుంది. ప్రస్తుతం అనేక సేవింగ్స్ స్కీమ్ ఉండగా.. వీటిల్లో కోట్లాది మంది ప్రజలు పెట్టుబడులు పెడుతున్నారు. అలాంటి వాటిల్లో నేషనల్ సేవింగ్స్ స్కీమ్ ఒకటి. ఇందులో మీరు పొదుపు చేసుకునే డబ్బులకు ఏకంగా 7.7 శాతం అత్యధిక వడ్డీ లభిస్తోంది. ఈ పథకం గురించి పూర్తి వివరాలు చూద్దాం.నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే స?్కమ్. మీరు పోస్టాఫీసుల ద్వారా మాత్రమే ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్టాఫీసులకు వెళ్లి ఈ అకౌంట్ తెరవొచ్చు. కానీ మీకు పోస్టాఫీసులో సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉండాలి. ఇందులో మీరు పొదుపు చేసుకునే డబ్బులకు ఐదేళ్ల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది. అంటే ఐదేళ్ల తర్వాత మాత్రమే మీ సొమ్మును తీసుకోవచ్చు.నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే స?్కమ్. మీరు పోస్టాఫీసుల ద్వారా మాత్రమే ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్టాఫీసులకు వెళ్లి ఈ అకౌంట్ తెరవొచ్చు. కానీ మీకు పోస్టాఫీసులో సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉండాలి. ఇందులో మీరు పొదుపు చేసుకునే డబ్బులకు ఐదేళ్ల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది. అంటే ఐదేళ్ల తర్వాత మాత్రమే మీ సొమ్మును తీసుకోవచ్చు.ఈ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేట్లు ప్రతీ త్రైమాసికంలో కేంద్రం ఫిక్స్ చేస్తూ ఉంటుంది. ప్రస్తుతం 2026-27 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికంలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు వడ్డీ రేట్లను 7.7 శాతంగా కేంద్ర ఆర్థికశాఖ నిర్ణయించింది. దీంతో బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కన్నా మీకు ఎక్కువ ఆదాయం ఇందులో లభిస్తుంది. అంతేకాకుండా మీ సొమ్ముకు పూర్తి భద్రత ఉంటుంది. దీంతో ఇందులో చాలామంది పెట్టుబడులు పెడుతున్నారు.ఈ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేట్లు ప్రతీ త్రైమాసికంలో కేంద్రం ఫిక్స్ చేస్తూ ఉంటుంది. ప్రస్తుతం 2026-27 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికంలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు వడ్డీ రేట్లను 7.7 శాతంగా కేంద్ర ఆర్థికశాఖ నిర్ణయించింది. దీంతో బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కన్నా మీకు ఎక్కువ ఆదాయం ఇందులో లభిస్తుంది. అంతేకాకుండా మీ సొమ్ముకు పూర్తి భద్రత ఉంటుంది. దీంతో ఇందులో చాలామంది పెట్టుబడులు పెడుతున్నారు.కనీసం ఏడాదికి రూ.వెయ్యి నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో పెట్టుబడులు పెట్టవచ్చు. ఇక గరిష్ఠంగా ఎంతైనా పెట్టువచ్చు. ఇక వీటిల్లో డబ్బులు పొదుపు చేసేవారికి ట్యాక్స్ మినహాయింపులు కూడా ఉంటాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం,2025 ప్రకారం సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలు పొందవచ్చు. పాత పన్ను విధానం ఎంచుకున్నవారికి రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవచ్చు.కనీసం ఏడాదికి రూ.వెయ్యి నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో పెట్టుబడులు పెట్టవచ్చు. ఇక గరిష్ఠంగా ఎంతైనా పెట్టువచ్చు. ఇక వీటిల్లో డబ్బులు పొదుపు చేసేవారికి ట్యాక్స్ మినహాయింపులు కూడా ఉంటాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం,2025 ప్రకారం సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలు పొందవచ్చు. పాత పన్ను విధానం ఎంచుకున్నవారికి రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవచ్చు.ఈ మీరు సెక్షన్ 123 కింద ట్యాక్స్ బెనిఫిట్స్ పొందవచ్చు. అయితే ఐదో సంవత్సరంలో వచ్చిన వడ్డీ తిరిగి పెట్టుబడి పెట్టడానికి కుదరదు.ఈ పథకంలో ఒక ప్రత్యేకమైన ప్రయోజనం ఉంది. అదేంటంటే.. మీరు నాలుగు సంవత్సరాల పాటు సంపాదించిన వడ్డీ ఆటోమేటిక్‌గా పథకంలో తిరిగి పెట్టుబడి పెడుతుంది. దీని వల్ల తిరిగి పెట్టుబడి పెట్టిన వడ్డీని తాజా పెట్టుబడిగా పరిగణిస్తారు. ఇక ఆ సంవత్సరానికి మీరు సెక్షన్ 123 కింద ట్యాక్స్ బెనిఫిట్స్ పొందవచ్చు. అయితే ఐదో సంవత్సరంలో వచ్చిన వడ్డీ తిరిగి పెట్టుబడి పెట్టడానికి కుదరదు.

# మీరు కొనేది అసలు బంగారమా..? నకిలీదా..?



బంగారంకు డిమాండ్ పెరగడం, ధరలు ఆకాశాన్నంటడంతో మార్కెట్లో నకిలీ బంగారం, తక్కువ స్వచ్ఛత ఉన్న బంగారాన్ని విక్రయిస్తున్నారు. ఇలాంటి కేసులు ఇటీవల చాలా వెలుగులోకి వస్తున్నాయి. కస్టమర్లను కొంతమంది మోసగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. స్వచ్ఛమైన బంగారం అని చెప్పి నకిలీ లేదా తక్కువ క్వాలిటీ కలిగిన గోల్డ్‌ను అంటగడుతున్నారు. దీంతో మోసపోయాక కస్టమర్లకు అసలు విషయం తెలుస్తుంది. అయితే మోసపోయాక కాకుండా మీరు ముందు జాగ్రత్త పడవచ్చు.కొన్ని చిన్న చిట్కాలు పాటించడం వల్ల మీరు మోసాల నుంచి బయటపడవచ్చు. అసలైన బంగారాన్ని గుర్తించడం ఎలా అంటే.. బంగారాన్ని కొనుగోలు చేసేముందు మీరు బీఐఎస్ త్రిభుజం లోగో చెక్ చేయండి. ఇక క్యారెట్, స్వచ్ఛత సంఖ్యను తనిఖీ చేయండి. స్వచ్ఛత సంఖ్య విషయానికొస్తే.. 22ఖ916 అంటే 91.6 శాతం క్వాలిటీ కలిగిన గోల్డ్ అని అర్థం. ఇక 18ఖ750 అంటే 75 శాతం స్వచ్ఛత కలిగినది అని అర్థం.కొన్ని చిన్న చిట్కాలు పాటించడం వల్ల మీరు మోసాల నుంచి బయటపడవచ్చు. అసలైన బంగారాన్ని గుర్తించడం ఎలా అంటే.. బంగారాన్ని కొనుగోలు చేసేముందు మీరు బీఐఎస్ త్రిభుజం లోగో చెక్ చేయండి. ఇక క్యారెట్, స్వచ్ఛత సంఖ్యను తనిఖీ చేయండి. స్వచ్ఛత సంఖ్య విషయానికొస్తే.. 22ఖ916 అంటే 91.6 శాతం క్వాలిటీ కలిగిన గోల్డ్ అని అర్థం. ఇక 18ఖ750 అంటే 75 శాతం స్వచ్ఛత కలిగినది అని అర్థం.ఇక ఆ తర్వాత ఎఖ×ణ నెంబర్ అనేది చాలా ముఖ్యం. ఈ నెంబర్ ఆరు అంకెలు కలిగి ఉంటుంది. అసలైన బంగారాన్ని గుర్తించడంలో ఇది సహాయపడుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బీఐఎస్ కేర్ యాప్ ద్వారా మీరు ఎఖ×ణ నెంబర్ ఎంటర్ చేసి అసలైన బంగారమా.. లేదా అనేది గుర్తించవచ్చు. ఆ యాప్‌లోకి వెళ్లి వెరిఫై హెచ్‌యూఐడీ ఆప్షన్ ఎంచుకోవాలి. అనంతరం ఆరు అంకెల నెంబర్ ఎంటర్ చేయాలి.ఇక ఆ తర్వాత ఎఖ×ణ నెంబర్ అనేది చాలా ముఖ్యం. ఈ నెంబర్ ఆరు అంకెలు కలిగి ఉంటుంది. అసలైన బంగారాన్ని గుర్తించడంలో ఇది సహాయపడుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బీఐఎస్ కేర్ యాప్ ద్వారా మీరు ఎఖ×ణ నెంబర్ ఎంటర్ చేసి అసలైన బంగారమా.. లేదా అనేది గుర్తించవచ్చు. ఆ యాప్‌లోకి వెళ్లి వెరిఫై హెచ్‌యూఐడీ ఆప్షన్ ఎంచుకోవాలి. అనంతరం ఆరు అంకెల నెంబర్ ఎంటర్ చేయాలి.మీకు వ్యాపారి పేరు, హాల్ మార్కింగ్ సెంటర్, తేదీ, స్వచ్ఛతకు సంబంధించి సమాచారం మొత్తం వచ్చేస్తుంది. దీని వల్ల మీరు కొనుగోలు చేసేది అసలైన బంగారం అని సులువుగా గుర్తించవచ్చు. ఒకవేళ ఆ వివరాలు ఏవీ రాకపోతే అది నకిలీ బంగారం అని అర్థం. అలాగే యాప్‌లోని వివరాలు, షాపులోని బంగారానికి మధ్య తేడాలు ఉంటే వెంటనే జాగ్రత్త పడండి.మీకు వ్యాపారి పేరు, హాల్ మార్కింగ్ సెంటర్, తేదీ, స్వచ్ఛతకు సంబంధించి సమాచారం మొత్తం వచ్చేస్తుంది. దీని వల్ల మీరు కొనుగోలు చేసేది అసలైన బంగారం అని సులువుగా గుర్తించవచ్చు. ఒకవేళ ఆ వివరాలు ఏవీ రాకపోతే అది నకిలీ బంగారం అని అర్థం. అలాగే యాప్‌లోని వివరాలు, షాపులోని బంగారానికి మధ్య తేడాలు ఉంటే వెంటనే జాగ్రత్త పడండి.ఇక ప్రస్తుతం చాలా షాపుల్లో శ=ఖీ మెషిన్లు ఉంటున్నాయి. మీరు వీటి ద్వారా మీ కొనుగోలు చేసే బంగారం స్వచ్ఛతను తెలుసుకోవచ్చు. ఈ టెస్టుకు కేవలం 30 సెకన్లు మాత్రమే సమయం పడుతుంది. ప్రతీ కస్టమర్‌కు ఈ పరీక్షను స్వయంగా చేయించుకునే హక్కు ఉంది. బిల్లు కంటే ముందు ఈ టెస్ట్ చేయించుకోండి. దీని వల్ల మీ బంగారం స్వచ్ఛత తెలుస్తుంది.

ఇక ప్రస్తుతం చాలా షాపుల్లో శ=ఖీ మెషిన్లు ఉంటున్నాయి. మీరు వీటి ద్వారా మీ కొనుగోలు చేసే బంగారం స్వచ్ఛతను తెలుసుకోవచ్చు. ఈ టెస్టుకు కేవలం 30 సెకన్లు మాత్రమే సమయం పడుతుంది. ప్రతీ కస్టమర్‌కు ఈ పరీక్షను స్వయంగా చేయించుకునే హక్కు ఉంది. బిల్లు కంటే ముందు ఈ టెస్ట్ చేయించుకోండి. దీని వల్ల మీ బంగారం స్వచ్ఛత తెలుస్తుంది.

# జాబ్ రాగానే హోమ్ లోన్‌తో ఇల్లు కొనాలనుకుంటే? ముందు ఇది తెలుసుకోండి!





యువ నిపుణులు తమ కెరీర్ ప్రారంభ దశలోనే ఇల్లు కొనడం ఇటీవల పెరుగుతున్న ట్రెండ్‌గా కనిపిస్తోంది. ఆర్థిక పరిపక్వతకు నిదర్శనంగా భావించబడే ఈ నిర్ణయం, దీర్ఘకాలిక సంపద సృష్టికి దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హోమ్ లోన్ సులభంగా లభిస్తున్న నేపథ్యంలో చాలామంది ముందుగానే ఆస్తి కొనుగోలు వైపు అడుగులు వేస్తున్నారు. అయితే ఈ నిర్ణయం ప్రతి ఒక్కరికీ సరిపోదని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. చిన్న వయసులోనే ఇల్లు కొనడం వల్ల ప్రధాన లాభం ఏమిటంటే, దీర్ఘకాలంలో ఈక్విటీ పెరగడం. ఎక్కువ కాలం పాటు రుణాన్ని చెల్లించే అవకాశం ఉండటంతో జువీ× భారం తక్కువగా ఉంటుంది. అదనంగా అద్దె చెల్లింపుల ఒత్తిడి తగ్గి, సొంత ఇంటి భద్రత భావన కలుగుతుంది.అయితే సవాళ్లు కూడా తక్కువ కావు. కెరీర్ ప్రారంభ దశలో ఉద్యోగ మార్పులు, నగర మార్పులు సాధారణం. ఇలాంటి సమయంలో గృహ రుణ బాధ్యతలు వృత్తిపరమైన స్వేచ్ఛను పరిమితం చేసే అవకాశం ఉంది. జువీ×లతో పాటు డౌన్ పేమెంట్, రిజిస్ట్రేషన్, నిర్వహణ, మరమ్మతుల ఖర్చులు కూడా భారీగా ఉండవచ్చు. ఇవి నెలవారీ ఆదాయంపై ఒత్తిడిని పెంచుతాయి. ఇంకా ఒక కీలక అంశం అవకాశ వ్యయం. ఇల్లు కొనుగోలుకు వినియోగించే డబ్బును ఇతర పెట్టుబడుల్లో పెట్టినట్లయితే, ఎక్కువ లాభాలు వచ్చే అవకాశం ఉండేది. ముఖ్యంగా స్టార్టింగ్ దశలో ఉన్నవారికి ఈ విషయం ప్రాముఖ్యంగా మారుతుంది.అయితే కొన్ని పరిస్థితుల్లో ముందుగానే ఇల్లు కొనడం ప్రయోజనకరంగా మారుతుంది. ఒక వ్యక్తి దీర్ఘకాలం ఒకే నగరంలో ఉండాలనుకుంటే, అద్దె ఖర్చులను ఆదా చేసుకోవచ్చు. అలాగే, భవిష్యత్తులో ఆదాయం పెరుగుతుందనే నమ్మకం ఉంటే రుణ చెల్లింపులు సులభమవుతాయి. ముఖ్యంగా తమ బడ్జెట్‌లోనే ఆస్తి కొనుగోలు చేస్తే ఆర్థిక ఒత్తిడి తగ్గుతుంది. మొత్తంగా చిన్న వయసులో ఇల్లు కొనడం సరైన ప్రణాళికతో చేస్తే మంచి పెట్టుబడిగా మారుతుంది. లేకపోతే అది దీర్ఘకాలిక ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉంది.



## ఇది సర్ డార్లింగ్ హవా అంటే.. 16 ఏళ్లైనా తగ్గని క్రేజ్ మరోసారి థియేటర్లలో సునామీ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. అయితే ఈ హీరో కెరీర్‌లో క్లాసిక్ లవ్‌స్టోరీగా నిలిచిన సినిమాల్లో 'డార్లింగ్' ఒకటి. అప్పట్లో ఈ సినిమా థియేటర్లలో సంచలనం సృష్టించింది. ఇక ఇప్పుడు ఇదే మూవీ మళ్లీ థియేటర్లలో సందడి చేస్తోంది. కరుణాకరన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలైన పద్నాలుగేళ్ల తర్వాత కూడా బాక్సాఫీస్ వద్ద అదే మేజిక్‌ను రిపీట్ చేస్తూ రికార్డులు సృష్టిస్తోంది. తాజాగా ఈ సినిమా రీ-రిలీజ్ సందర్భంగా అడ్వాన్స్ సేల్స్‌లోనే రూ. 2 కోట్ల గ్రాస్ వసూలు చేసి ప్రభాస్ క్రేజ్‌ను మరోసారి నిరూపించింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రభాస్ ఫాలోయింగ్ ఏ స్థాయిలో ఉందో ఈ వసూళ్లు అద్దం పడుతున్నాయి. ప్రస్తుత ట్రెండ్‌లో రీ-రిలీజ్ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తున్నప్పటికీ, ఒక క్లాసిక్ సినిమాకు ఈ స్థాయి అడ్వాన్స్ బుకింగ్స్ రావడం విశేషం. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ప్రధాన నగరాల్లోని థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. అటు యూత్, ఇటు ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ ఈ సినిమాను మళ్లీ వెండితెరపై చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు.'డార్లింగ్' సినిమాలో ప్రభాస్ నటన, స్టైలింగ్, కాజల్ అగర్వాల్‌తో ఉన్న కెమిస్ట్రీ అప్పట్లో సెన్సేషన్ సృష్టించాయి. జీవీ ప్రకాష్ అందించిన సంగీతం ఇప్పటికీ చార్ట్‌బస్టర్‌గా కొనసాగుతోంది. ఈ చిత్రంలోని పాటలు, కామెడీ సీన్లు థియేటర్లలో ప్రేక్షకులకు మళ్ళీ వినోదాన్ని పంచుతున్నాయి. ప్రభాస్ అభిమానులు థియేటర్ల వద్ద పండుగ వాతావరణాన్ని తలపించేలా హంగామా చేస్తున్నారు.రీ-రిలీజ్ మార్కెట్‌లో పవన్ కళ్యాణ్, మహేష్ బాబు వంటి స్టార్ల సినిమాలకు గతంలో భారీ వసూళ్లు  కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ప్రధాన నగరాల్లోని థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. అటు యూత్, ఇటు ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ ఈ సినిమాను మళ్లీ వెండితెరపై చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు.'డార్లింగ్' సినిమాలో ప్రభాస్ నటన, స్టైలింగ్, కాజల్ అగర్వాల్‌తో ఉన్న కెమిస్ట్రీ అప్పట్లో సెన్సేషన్ సృష్టించాయి. జీవీ ప్రకాష్ అందించిన సంగీతం ఇప్పటికీ చార్ట్‌బస్టర్‌గా కొనసాగుతోంది. ఈ చిత్రంలోని పాటలు, కామెడీ సీన్లు థియేటర్లలో వచ్చాయి. ఇప్పుడు 'డార్లింగ్' కూడా ఆ జాబితాలో చేరిపోయింది. అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారానే రూ. 2 కోట్లు వసూలు చేయడంతో, ఫుల్ రన్ ముగిసే సమయానికి ఈ చిత్రం మరింత పెద్ద సంఖ్యను సాధించే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రికార్డు ప్రభాస్ గ్లోబల్ స్టా ర్‌గా ఎదిగినా, ఆయన పాత సినిమాలకు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేస్తోంది.

## ఎదురుగా పిజ్జా ఉన్నా తినకుండా డైట్

హోమీ అదాజానియా దర్శకత్వంలో రాబోతున్న 'కాక్‌టెయిల్ 2' ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుండి సోషల్ మీడియాలో కృతి సనన్ మేకోవర్ గురించే చర్చ జరుగుతోంది. 'కాక్‌టెయిల్' మొదటి భాగంలో దీపికా పదుకొణె పోషించిన ఐకానిక్ 'వెరోనికా' పాత్రను గుర్తుకు తెచ్చేలా కృతి కనిపిస్తోంది. టోన్డ్ బికినీ బాడీ నుండి బోహేమియన్ అవుట్‌ఫిట్స్ వరకు ఆమె వేసుకున్న ప్రతి డ్రెస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అయితే, ఈ స్థాయి ఫిట్‌నెస్‌ను సాధించడం వెనుక కృతి పడిన శ్రమ అంతా ఇంతా కాదు.క్యాలరీ డెఫిసిట్ డైట్ సినిమా కోసం కృతి తన జీవితంలో మొదటిసారి 'క్యాలరీ డెఫిసిట్' (తక్కువ క్యాలరీలు తీసుకోవడం) డైట్‌ను అనుసరించింది. విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఇటలీలోని సిసిలీలో జరిగింది. ఇటలీ అంటేనే పిజ్జాలు, పాస్తాలకు పెట్టింది పేరు. చుట్టూ నోరూరించే కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే వంటకాలు ఉన్నప్పటికీ, కృతి తన డైట్ విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయలేదు. కేవలం టోన్డ్ లుక్ కోసం, ఒక అథ్లెటిక్ బాడీని సాధించడం కోసం ఆమె ఆ కఠినమైన ఆహార నియమాలను పాటించింది. క్యాలరీ డెఫిసిట్ డైట్ అనేది కేవలం బరువు తగ్గడానికే కాకుండా, శరీరంలోని కొవ్వును తగ్గించి మెటబాలిక్ సహాయపడుతుంది.సైఫ్ అలీ ఖాన్, దీపికా 'కాక్‌టెయిల్' అప్పట్లో ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. ఇప్పుడు వస్తున్న ఈ సీక్వెల్‌లో కృతి సనన్‌తో పాటు షాహిద్ కపూర్, రష్మిక మందన్న నటిస్తున్నారు. కృతి తన అంకితభావంతో సాధించిన ఈ అద్భుతమైన మార్పు సినిమాపై అంచనాలను పెంచేసింది. వెండితెరపై కృతి సనన్ కొత్త అవతారం ప్రేక్షకులను ఏ విధంగా అలరిస్తుందో చూడాలి.ఈ చిత్రం జూన్ 19, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. గ్లామర్, ఎమోషన్స్, మంచి మ్యూజిక్ కలగలిసిన ఈ సినిమా కృతి కెరీర్‌లో మరో హిట్ గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కృతి సనన్ ఫిట్‌నెస్ ప్రయాణం నేటి తరం యువతకు ఒక గొప్ప స్ఫూర్తి అని చెప్పవచ్చు.



కృతి సనన్



## నరబలి కోరే బ్రహ్మ రాక్షసుడు.. ఓటీటీలోకి 'రాకాస'

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ రాకాస. లేడీ డైరెక్టర్ మానస శర్మ తెరకెక్కించిన ఈ సినిమాలో నయన్ సారిక హీరోయిన్ గా నటించింది. జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల ఈ సినిమాను నిర్మించింది. ఏప్రిల్ 03న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. దీనికి తోడు నిహారికతో పాటు చిత్ర బృందం పెద్ద ఎత్తున ప్రమోషన్లు చేయడంతో ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. ఫాంటసీ హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా థియేటర్లలో రిలీజై దాదాపు మూడు వారాలవుతోంది. ఇప్పటికీ అక్కడక్కడ థియేటర్లలో ఆడుతోంది. అయితే ఈ రాకాస సినిమాను ఓటీటీలోనూ చూడాలని చాలా మంది ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే వీరి కోరిక నెరవేరనుంది. రాకాస సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ చేసుకుంది. ఈ మేరకు థియేటర్‌లో రిలీజైన 4 వారాల తర్వాతనే ఓటీటీలో రిలీజ్ చేయాలనే అగ్రిమెంట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం రాకాస మూవీ ఏప్రిల్ చివరి వారంలో లేదా మే రెండో వారంలో ఓటీటీలో విడుదలయ్యే అవకాశం ఉంది.. దీనిపై త్వరలోనే నెట్‌ఫ్లిక్స్ ఫుల్ క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. కాగా రాకాస సినిమాలో భారీ తారగణమే ఉంది. వెన్నెల కిశోర్, గెటప్ శ్రీను, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి ఆశిష్ విద్యార్థి, అన్నపూర్ణ, వాసు ఇంటూరి, రోహిణి, అనూప్ సింగ్, రోహన్ రాయ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, ఈదురోలు రాజు సినిమాటోగ్రాఫర్‌గా, అన్వర్ అలీ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

## నా తర్వాత వచ్చిన సుడిగాలి సుధీర్ స్టార్ రేంజ్‌కు ఎదిగాడు



జబర్దస్త్ తో పాపులర్ అయిన వారిలో చలాకీ చంటి ఒకరు. తన కామెడీ టైమింగ్, పంచులతో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడీ కమెడియన్. అయితే జబర్దస్త్ కు రాకముందే నాని కబడ్డీ వంటి పలు సినిమాల్లో కమెడియన్ గా, సహాయక నటుడిగా చేశాడు చంటి. అలాగే రేడియో మిర్చిలో ఆర్జేగా నూ చేశాడు. అక్కడ నిర్వహించిన చంటి బంటి కార్యక్రమంతో బాగా ఫేమస్ అయ్యాడు. ఈ ప్రోగ్రామ్ కారణంగానే అతనికి చంటి పేరు స్థిరపడిపోయింది. ఆ తర్వాత జబర్దస్త్ లోకి అడుగు పెట్టి బాగా మరింత ఫేమస్ అయ్యాడు. తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించి ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడు. ఓవైపు జబర్దస్త్ లాంటి టీవీ షోస్ చేస్తూనే సినిమాల్లోనూ నటించాడు చలాకీ చంటి. అలాగే బిగ్ బాస్ తెలుగు సీజన్ 6 కంటెస్టెంట్ గానూ పార్టిసిపేట్ చేశాడు. మధ్యలో అనారోగ్య సమస్యలతో ఇండస్ట్రీకి దూరమైనప్పటికీ మళ్లీ ఇప్పుడు బుల్లితెరపై బిజీగా మారిపోయాడు. ఈ క్రమంలో ఒక ఇంటర్వ్యూకు హాజరైన చంటి అవకాశాలు వచ్చినప్పుడు జాగ్రత్తగా వినియోగించుకోవాలి. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటే మరింత ఎత్తుకు వెళ్లొచ్చని సుధీర్ కు చెప్పాను. భవిష్యత్తులో సుధీర్ ఇంకా ఎన్నో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని ఆకాంక్షించారు చలాకీ చంటి. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



## డైరెక్టర్‌కు చెప్పినా వినలేదు.

చాలా మంది హీరోయిన్స్ ఎలాంటి పాత్రలు చేయడానికైనా సరే సిద్ధంగా ఉంటున్నారు. పాత్ర డిమాండ్ చేస్తే హీరోలతో సమానంగా ఫైట్స్ కూడా చేస్తున్నారు. పైగా ఛాలెంజింగ్ రోల్స్ ఛాన్స్ వస్తే అస్సలు వదులుకోరు కొందరు భామలు. అలాగే రొమాంటిక్ సీన్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటున్నారు. అయితే ఓ హీరోయిన్ మాత్రం సినిమాలో ఓ సీన్ కారణంగా ఇంటికెళ్లి పదేపదే మొహాన్ని కడుక్కున్నా అని తెలిపింది. ఆ సీన్ లో నటించను అని ముందే చెప్పినా దర్శకుడు వినలేదట. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో... ఆ సీన్ ఏంటో తెలుసా.? ఆమె మరెవరో కాదు అందాల భామ సదా. అయితే ఓ హీరోయిన్ మాత్రం సినిమాలో ఓ సీన్ కారణంగా ఇంటికెళ్లి పదేపదే మొహాన్ని కడుక్కున్నా అని తెలిపింది. ఆ సీన్ లో నటించను అని ముందే చెప్పినా దర్శకుడు వినలేదట. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో... ఆ సీన్ ఏంటో తెలుసా.? ఆమె మరెవరో కాదు అందాల భామ సదా. దర్శకుడు తేజ సినిమాలతో చాలా మంది ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. అలా వచ్చిన వారిలో సదా ఒకరు. తేజ దర్శకత్వంలో వచ్చిన జయం సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. నితిన్ హీరోగా నటించిన జయం సినిమాలో హీరోయిన్ గా సదా నటించాగా విలన్ గా గోపీచంద్ నటించాడు.దర్శకుడు తేజ సినిమాలతో చాలా మంది ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. అలా వచ్చిన వారిలో సదా ఒకరు. తేజ దర్శకత్వంలో వచ్చిన జయం సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. నితిన్ హీరోగా నటించిన జయం సినిమాలో హీరోయిన్ గా సదా నటించాగా విలన్ గా గోపీచంద్ నటించాడు.

గతంలో సదా జయం సినిమా గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. జయం సినిమాలో ఓ సన్నివేశంలో నటించడానికి చాలా ఇబ్బంది పడ్డానని ఇంటికెళ్లి మరీ ఏడ్చాను.. ఇప్పటికి కూడా ఆ సీన్ ఎందుకు చేశానా అని చాలా బాధపడ్డాను అని తెలిపింది.

గతంలో సదా జయం సినిమా గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. జయం సినిమాలో ఓ సన్నివేశంలో నటించడానికి చాలా ఇబ్బంది పడ్డానని ఇంటికెళ్లి మరీ ఏడ్చాను.. ఇప్పటికి కూడా ఆ సీన్ ఎందుకు చేశానా అని చాలా బాధపడ్డాను అని తెలిపింది.

జయం సినిమాలో విలన్ గోపీచంద్ కూడా సదాను ప్రేమిస్తాడు. అయితే సదా ప్రేమించిన నితిన్ ముందు ఆమె బిగ్గపై నాలుకతో నాకుతాడు. ఈ సన్నివేశం చేసేటప్పుడు చాలా ఇబ్బందిపడ్డాను అని సదా తెలిపింది. నేను ఆ సన్నివేశంలో నటించాను అని దర్శకుడికి ముందే చెప్పినా కూడా ఆయన వినిపించుకోలేదట. ఆ సీన్ సినిమాకు హైలైట్ అవుతుందని చెప్పి తనతో చేయించారట. ఆతర్వాత ఇంటికెళ్లి పదేపదే మొహాన్ని కడుక్కున్నా అని తెలిపింది సదా. కానీ జయం సినిమాతో తనకు ఎంతో పేరు వచ్చిందని తెలిపింది. జయం సినిమాలో విలన్ గోపీచంద్ కూడా సదాను ప్రేమిస్తాడు. అయితే సదా ప్రేమించిన నితిన్ ముందు ఆమె బిగ్గపై నాలుకతో నాకుతాడు. ఈ సన్నివేశం చేసేటప్పుడు చాలా ఇబ్బందిపడ్డాను అని సదా తెలిపింది. నేను ఆ సన్నివేశంలో నటించాను అని దర్శకుడికి ముందే చెప్పినా కూడా ఆయన వినిపించుకోలేదట. ఆ సీన్ సినిమాకు హైలైట్ అవుతుందని చెప్పి తనతో చేయించారట. ఆతర్వాత ఇంటికెళ్లి పదేపదే మొహాన్ని కడుక్కున్నా అని తెలిపింది సదా. కానీ జయం సినిమాతో తనకు ఎంతో పేరు వచ్చిందని తెలిపింది.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.